# విద్యార్థి వెలుగు

Volume VII - Issue VIII - Aug 2024



## కలిసి పని చేయడం

సంపాదకీయం

# కలిసి పని చేద్దాం

"కలిసి పని చేయడం" ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. ఒక బృందం కలిసి పని చేసినప్పుడు అసాధారణ ఫలితాలను సాధించగలదు. ఈ సూత్రాన్ని యేసుక్రీస్తు వారి జీవితంలో గమనించవచ్చు.

యేసుక్రీస్తు తన పరిచర్య ప్రారంభం నుండి పన్నెండు మంది శిష్యులను తయారు చేయడానికి తన సమయాన్ని కేటాయించారు. ఆయన వారికి బోధించారు, వారికి స్వస్థతపరిచే అధికారమిచారు మరియు దేవుని రాజ్యం గురించి తెలియజేయమని సర్వలోకానికి వారిని పంపారు. యేసు తన శిష్యులతో కలిసి పని చేయడం ద్వారా, వారి సామర్థ్యాలను పెంపొందించి, దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి వారిని సన్నద్ధం చేశారు.

యేసు పరలోకానికి ఆరోహణం అయిన తర్వాత, ఆయన శిష్యులను పరిశుద్ధాత్మతో నింపారు. పరిశుద్ధాత్మ వారికి శక్తిని మరియు ధైర్యాన్ని ఇచ్చారు మరియు వారు దేవుడిచ్చిన ఆజ్ఞను నెరవేర్చడంలో వారికి సహాయపడ్డారు. పరిశుద్ధాత్మ సహాయంతో, కలిసి పని చేసి శిష్యులు గొప్ప కార్యాలను చేశారు.

యేసుక్రీస్తు కలిసి పని చేయడంలో చూపించిన మాదిరిని అనుసరించి మనం కూడా కలిసి పని చేస్తే, గొప్ప విషయాలను సాధించగలం మరియు దేవుని రాజ్యాన్ని మరింత ప్రభావవంతంగా నిర్మించగలం.

కానీ నేడు, క్రైస్తవ ప్రపంచం కలిసి పని చేయడంలో వైఫల్యం చెందడం విచారకరమైన విషయం. సంఘాల మధ్య విభేదాలు, వివాదాలు, విశ్వాస సంబంధమైన విషయాలపై వాదోపవాదాలు కలిసి పని చేయుటకు అడ్డంకులుగా పరిణమించాయి.

మనం ఐక్యతతో కలిసి పని చేయడం ద్వారా లోకం దేవుని వైపు తిరగాలని రక్షకుని సంకల్పం. కుటుంబం, సంఘం, సమాజం – ఏ స్థాయిలోనైనా ఐక్యతతో జీవించి దేవుని ఘనపరచాలి.

"వారియందు నేనును నా యందు నీవును ఉండుటవలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే వారినికూడ ప్రేమించితివనియు, లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని" (యోహాను 17:23).

"దేవుడైన యెహోవా – ప్రతి భూజంతువును ప్రతి ఆకాశపక్షిని నేలనుండి నిర్మించి, ఆదాము వాటికి ఏ పేరు పెట్టునో చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను. జీవముగల ప్రతిదానికి ఆదాము ఏ పేరు పెట్టెనో ఆ పేరు దానికి కలిగెను." అని ఆది 2:19లో చూస్తాం. దేవుడు సృష్టించి, జీవముగల ప్రతిదానికి ఆదాముకు నామకరణం చేసే అవకాశమిచ్చారు. ఇది కలిసి పనిచేయడానికి ఒక గొప్ప ఉదాహరణ.

యేసుక్రీస్తు చూపిన మార్గం అనుసరించి మనం కలిసి పని చేసినప్పుడు, దేవుని మహిమను లోకానికి చూపించగలం. ప్రభువు కృప మరియు అనుగ్రహం మనందరికీ సమృద్ధిగా లభించును గాక! ఆమెన్!

– దాసరి రాజేష్

# విద్యార్థి వెలుగు

Vol. VII - Issue VIII - Aug 2024

UESI PUBLICATION TRUST - TELANGANA BRANCH



**EDITORIAL BOARD**

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:
Mr. K. John Bhushanam, Cyderabad

UESI PT TG Branch Sec.:
Mr.V Rajendra Prasad, Hyderabad

**Members:**
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad
Mr. S. Jayaraju, Hyderabad
Mr. Raja Sekhar Addanki, Cyderabad
Mrs. L.Vinodha, Sangareddy



**CONTACT DETAILS**

The Editor, Vidyarthi Velugu
UESI Publication Trust - Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village,
Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Ph: 9491595765
Email: editorvv2018@gmail.com


**SCAN THE QR CODE TO SUBSCRIBE VIDYARTHI VELUGU MAGAZINE**

**Annual (Hard+Soft copy)**
Students -150/-
Graduates - 300/-

**For 3 Years (Hard+Soft copy)**
Students - 450/-
Graduates - 900/-

**Life (10 Years - Hard+Soft copy)**
Students & Graduates - 2000/-

**Overseas (10 Years - Soft copy)**
Students & Graduates - 2000/-

**Publication Trust Account**

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624

Kindly inform the office after depositing amount. Ph. **8985482388**

**Please furnish the following details**
Address, Pincode, Phone Number, Mail Id, Payment Transaction Details

**THEMES:**

September - Balance
October - Needs and Wants
November - Maturity
December - Jesus Birth: A Divine Event

Please send your writeups on or before **10th of every month** to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## విషయ సూచిక


ఒకే కుటుంబం ఒకే విశ్వాసం ఒకే లక్ష్యం
కలిసి పని చేయడం 4
విజేత ఎవరు? 6
అనుకూలత 7
నిజమైన స్వాతంత్ర్యం 10
భారతదేశ స్వాతంత్ర్యం – క్రైస్తవ నాయకత్వం 13
హెర్మన్ గుండర్ట్ 17
Students under stress: Is there a way out? 21
సంబంధాలు 25
దేవుడు ఇయు పరిచర్యను నాకు అనుగ్రహించాడు 27
చేయి చేయి కలిపి యేసు మనసును కలిగి 29
Nagarkurnool 30


## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి.సాయి కుమార్ (79933 97630) ను సంప్రదించగలరు.

2. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

ప్రతి నెల ప్రార్థనాంశాలు **10**వ తారీఖు లోపల **ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు** editorvv2018@gmail.com **కు పంపించగలరు.**

**- విద్యార్థి వెలుగు ఎడిటోరియల్ బోర్డ్**



కవర్ స్టోరీ

# ఒకే కుటుంబం ఒకే విశ్వాసం ఒకే లక్ష్యం కలిసి పని చేయడం

విశ్వాసులంగా, మనమందరం ఒకే కుటుంబానికి చెందినవారమని, ఒకే ప్రభువును పూజిస్తామని, ఒకే దర్శనాన్ని పంచుకుంటున్నామని మరియు ఆయన ప్రేమ మనలనందరినీ కలిపి ఉంచుతుందనే సత్యం అర్థమైనప్పుడు, మనం కలిసి పని చేయాలి మరియు ఒకరికొకరం సహకరించుకోవాలి.

దేవుని వాక్యంలో వివిధ ప్రదేశాల్లో, “ఒకరితో ఒకరు కలిసి పని చేయడం” మరియు “ఒకరినొకరు ప్రేమించుకోవడం” గురించి నొక్కిచెప్పబడింది. ప్రేమ మరియు సేవ ద్వారా మనం దేవుని రాజ్యాన్ని నిర్మించడానికి కలిసి పని చేయాలని దేవుడు కోరుకుంటున్నాడు.

కలిసి పని చేయడం వల్ల సహవాసం బలంగా ఉంటుంది మరియు పరిచర్యలో ప్రభావవంతమైన మార్పును తీసుకురావచ్చు. ఒకరి బలహీనతలను మరియు అవసరాలను మరొకరు గుర్తించినప్పుడు, మనం ఒకరికొకరు తోడుగా, సహాయంగా ఉంటాము. కలిసి పని చేయడం ద్వారా, మనం మన విశ్వాసాన్ని బలపరుచుకుంటాము, దేవుని కృపను అనుభవిస్తాము మరియు మన చుట్టూ ఉన్న ప్రపంచంలో కూడా మార్పును కలుగజేయ గలుగుతాము.

### కలిసి పని చేయడం వల్ల లాభాలు

### 1. వినూత్నంగా ఆలోచించగలము

మన మధ్య తేడాలు ఉండటం సహజం. వేర్వేరు నేపథ్యాలు, అభిప్రాయాలు మరియు అనుభవాలు మనల్ని గొప్పగా తయారు చేస్తాయి. ఈ తేడాలను గౌరవించడం మరియు అర్థం చేసుకోవడం బలమైన మరియు అత్యంత ప్రభావవంతమైన సహవాసానికి దారి తీస్తుంది. విశ్వాసులందరు ఒకేలా ఆలోచించాల్సిన అవసరం లేదు. వేర్వేరు దృక్కోణాల ద్వారా మనం చాలా వినూత్నంగా ఆలోచించగలము.

### 2. సామర్థ్యాలను బలపరచుకోగలం

కలిసి పని చేయడం వల్ల మనం ఒకరి సామర్థ్యాలను ఒకరం బలపరుస్తాము, మన స్వంత నైపుణ్యాలను పెంచుకుంటాం. ప్రతి ఒక్కరు తమ ప్రత్యేక నైపుణ్యాలను మరియు అనుభవాలను గుర్తించడం ద్వారా మనం కలిసి ఎక్కువ సాధించగలం. ఒకరి బలహీనతలను మరొకరు సరిచేసి బలపరచడం ద్వారా మనం మరింత సమర్థవంతంగా పనిచేయగలం.

### 3. ఆత్మీయంగా బలంగా ఉండగలం

సామూహిక ప్రార్థనలు, బైబిల్ స్టడీస్ మరియు ఒకరినొకరు ప్రోత్సహించడం ద్వారా మనం ఆత్మీయంగా బలంగా ఉండగలం. ప్రార్థనలో కలిసి పాల్గొనడం ద్వారా, మనం దేవునికి దగ్గరకు దగ్గరవుతాము మరియు ఆయన నడిపింపు కోరతాం. బైబిల్ స్టడీస్ మన విశ్వాసాన్ని లోతుగా అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి మరియు మన జీవితాల్లో దేవుని వాక్యాన్ని ఎలా అన్వయించుకోవాలో తెలుసుకునేందుకు తోడ్పడతాయి. ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం, మనం కష్ట సమయాల్లో బలంగా ఉండటానికి సహాయపడుతుంది.

### 4. సమాజాన్ని బలోపేతం చేయగలం

కలిసి పనిచేయడం ద్వారా మనం వెళ్ళే సంఘాలను, ఇయు పరిచర్యను, క్రైస్తవ సంస్థలను, సమాజాన్ని బలోపేతం చేయవచ్చు. మన సమయం, ప్రతిభ మరియు వనరులను సమాజానికి ఉపయోగించడం ద్వారా, మనం ఇతరుల జీవితాల్లో మార్పుకు దోహదపడవచ్చు మరియు ప్రపంచంలో దేవుని రాజ్యాన్ని వ్యాపింపజేయవచ్చు.

### అనైక్యత చోటు చేసుకుంటే వచ్చే పరిణామాలు

జాతీయ సమైక్యతకు నిలయమైన భారతదేశం ఇప్పుడు అనైఖ్యత బారిన పడుతోంది. అసహనం, మత రాజకీయాలు, సామాజిక అణచివేత, ఆర్థిక దోపిడి, కులతత్వం వంటి సమస్యలు బహిరంగంగా చాపక్రింద నీరుల విస్తరిస్తున్నాయి. ఈ అనైఖ్యత మన జీవితాలను కలవరపరుస్తోంది, అసహనాన్ని పెంచుతుంది, అభద్రతాభావాన్ని కలిగిస్తుంది.

ఈ భయం మరియు అసహనం వల్ల కొందరు ఘోరమైన పనులు చేయడానికి కూడా వెనుకాడటం

లేదు. ఇతరుల క్షేమం కన్నా వారి స్వార్థమే ముఖ్యంగా భావిస్తున్నారు. తమ మత అధికారం తగ్గుతుందని భయపడుతూ, తమ అధికారాన్ని, శక్తిని ఉపయోగించి అసహనాన్ని పెంచుతున్నారు. ఈ అనైఖ్యత సమాజంలోనే కాదు పరిచర్యలో కూడా కనిపిస్తోంది.

## అనైక్యత చోటు చేసుకుంటే వచ్చే పరిణామాలు

### 1. వ్యక్తిగతమైన కక్షలు

ఈ మధ్య పరిచర్యలో, సంఘములో గ్రూపిజం ఎక్కువై పోయాయి. "నాకు ఫలాన అన్నంటే ఇష్టం, ఆయన నాయకత్వంలో మాత్రమే పని చేస్తాను, మిగిలిన వారు నాయకత్వంలో ఉంటే నేను కనబడను, ఆయన వస్తే నేనుండను..." అనే మాటలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. క్రైస్తవ సహవాసమనే కుటుంబంలో ఇలాంటి వ్యక్తిగత కక్ష్యలు విభేదాలకు దారి తీస్తాయి, ఐక్యతను దెబ్బతీస్తాయి.

మనమంతా ఒకే కుటుంబం. మన మధ్య కులం, క్వాలిఫికేషన్స్, ఆర్థిక తారతమ్యాలు ఏమీ లేవు. వీటికి భిన్నంగా ఉన్నది ఏదైనా సరే అది దుష్టుని నుండి వచ్చినదే, పరిశుద్ధాత్మ వలన పుట్టినది కాదు. ఇవి మనలో ఉంటే ఆనందంతో, భక్తితో సేవ చేయలేం.

### 2. వృధాతిశయము

"నేను నా మహిమను వెదకుట లేదు" అని యోహాను 8:50లో ప్రభువు అంటాడు. స్వంత గుర్తింపు కోసం ఆరాటపడటం, పొగడ్తలకు పడిపోవడం మనకు ప్రమాదకరం. మనల్ని ఎవరూ గుర్తించకపోతేనే, పొగడకపోతేనే చాలా మంచిది. ఎందుకంటే పరలోకంలో ప్రభువు దగ్గర వుండి రావాలిసిన మెప్పులు మనకు వస్తాయి. ప్రముఖ క్రైస్తవ బోధకుడు, ఏడబ్ల్యు టోజర్, "ప్రభువా, నీ మందిరంలో అందరూ కాళ్ళు తుడుచుకొనే ఒక గొనెపట్టలా వాడుకో" అని ప్రార్థన చేసేవాడు. మనం వ్యక్తిగత మహిమ కోసం ఆరాటపడితే, మనలోని ప్రేమ, ఐక్యత చల్లారిపోతాయి.

### 3. వ్యక్తిగత స్వార్థం

"నా కార్యాలు ముందు జరగాలి, నా నిర్ణయం నెగ్గాలి..." ఇలాంటి స్వార్థపూరిత ఆలోచనలు మనల్ని ఇతరుల నుండి దూరం చేస్తాయి. మనం వ్యక్తిగత స్వార్థానికి, స్వయం చిత్తానికి చచ్చి ఇతరుల అవసరాలు కూడా చూడాలి.

సాల్వేషన్ ఆర్మీ స్థాపకుడు విలియం బూత్, తన జీవితాన్ని అవసరంలో ఉన్నవారికి అంకితం చేశాడు. ఆయన హృదయంలో, కేవలం ఆత్మల రక్షణే కాదు, వారి భౌతిక అవసరాలను తీర్చడం కూడా ముఖ్యమని బలంగా నమ్మేవారు.

ఒకసారి, సంఘ పెద్దలు పరిశుద్ధ కూడికలు ప్లాన్ చేసి, సాల్వేషన్ ఆర్మీ వ్యవస్థాపకుడైన విలియం బూత్‌ను ఆహ్వానించారు. ఆయన ఆరోగ్యం బాగోలేదని తెలుసుకున్న వారు, "మీరు వచ్చే సంవత్సరం ఆరోగ్యంగా ఉంటారో లేదో, ఈ కూడికలకు రండని" అడిగారు. "ఆరోగ్య స్థితిని బట్టి వస్తాను" అని బూత్ చెప్పాడు.

మీటింగ్ మొదలయ్యింది. విలియంగారు వస్తున్నారో లేదో తెలియదు, మెసేజ్ కూడా పంపించలేదు అనుకుంటుండగా ఒక టెలిగ్రాం వచ్చింది. ఏముందని చూస్తే అందులో ఒకే ఒక పదం "ఇతరులు" అని ఉంది.

ఆ సమయంలో, సాల్వేషన్ ఆర్మీ ప్రాధాన్యత ఆత్మల రక్షణ మరియు యేసుక్రీస్తు సందేశాన్ని వ్యాప్తి చేయడంపైనే ఉండేది. సామాజిక సేవకు అంతగా ప్రాధాన్యత ఉండేది కాదు. ఈ చిన్న పదం "అవసరంలో ఉన్నవారికి సహాయం చేయకుండా సువార్త ప్రకటించడం వల్ల ప్రయోజనం ఏమిటి?" అని సాల్వేషన్ ఆర్మీ యొక్క ప్రాథమిక సూత్రాన్ని గుర్తుచేసింది. విషయం నాయకులకు అర్థమయ్యి పశ్చాత్తాపడ్డారు.

"ఇతరులు!" అనే ఒకే పదం సాల్వేషన్ ఆర్మీని కేవలం ఒక సౌవార్తిక సమూహంగానే కాకుండా, ప్రజలకు సహాయం చేసే ఒక శక్తివంతమైన సంస్థగా మార్చింది. వారు అనాథలకు ఆశ్రయం, పేదలకు ఆహారం మరియు ఇతరులకు అవసరమైన ప్రతి చోటా సహాయం అందించడం ప్రారంభించారు.

విలియం బూత్ తన చివరి క్షణాలలో కూడా తన ఆరోగ్యం పట్ల ఆందోళన చెందకుండా, ఇతరుల రక్షణ, క్షేమంపై దృష్టి పెట్టాల్సిన అవసరం గురించి ఆ చిన్న పదం ద్వారా వారికి గుర్తు చేశాడు.

ఎల్లప్పుడూ 'నేను', 'నాది' అనే ఆలోచనలో మునిగి పోకూడదు. ఇంకో మాటలో చెప్పాలంటే, 'నేను', 'నాది' అనేది చావాలి. మన చుట్టూ ఉన్న 'ఇతరులు' కూడా చాలా ముఖ్యమని గుర్తుంచుకోవాలి.

## ముగింపు

విశ్వాసులంగా, మనమంతా ఒకే కుటుంబం, ఒకే విశ్వాసాన్ని, ఒకే లక్ష్యం కలిగియున్నాం. ఈ విశ్వాసమే మనలను ఒకరినొకరు బలపరచుకొనేలా చేస్తుంది. అందుకే, "ఒకరు చేయలేనిది, కలిసి చేయవచ్చు", "ఒకరు సాధించలేనిది, కలిసి సాధించవచ్చు". కలిసి పని చేయడం ద్వారా, మనం మరింత మందికి సహాయం చేయగలం. సహవాసంలో, సమాజంలో, మంచి మార్పు తీసుకురాగలం మరియు ప్రపంచానికి క్రైస్తవ విలువలను చూపించగలము.

అయితే, కలిసి పని చేస్తున్నప్పుడు విభేదాలు

ఉండవని కాదు. అవి తలెత్తినప్పుడు, వాటిని ఎదుర్కోవడానికి మరియు సమస్యలను పరిష్కరించుకోవడానికి సభ్యులు సంసిద్ధంగా ఉండాలి. విభేదాలను అధిగమించి కలిసి పనిచేయడం ద్వారా ఆత్మీయంగా పరిణితి చెందుతాం.

యేసుక్రీస్తు, "ఒకరికొకరు ప్రేమించవలెను" అని బోధించాడు. కలిసి పని చేయడం ద్వారా, మనం ఆయన బోధనలను పాటిస్తూ, ఆయన ప్రేమను చూపిస్తాము మరియు ఆయన శిష్యులమని నిరూపించు కుంటాము. కాబట్టి, క్రీస్తును అనుసరించేవారిగా, అన్ని విభేదాలను అధిగమించి ప్రపంచానికి క్రీస్తు ప్రేమ సందేశాన్ని అందించాలి.

**రిఫరెన్స్:**

ప్రేమతో, ఐక్యతతో ముందుకు సాగుదాం!, విద్యార్థి జ్వాల, నవంబర్ 2022

**– హనోక్ బి. ఆనంద్,**
**నిజామాబాద్**

* * * * * *

**ప్రత్యేకం**

# విజేత ఎవరు?



**మ**రోసారి, భారతదేశం అంతర్జాతీయ క్రీడా రంగంలో తన ప్రాబల్యాన్ని చాటి చెప్పింది. టీ20 ప్రపంచ కప్పు ఫైనల్‌లో ఉత్కంఠభరితమైన పోటీ తర్వాత భారత జట్టు విజేతగా నిలిచి, ప్రపంచానికి తన ఘనతను చాటింది. ఒలింపిక్స్‌లో కూడా 6 పతకాలను సాధించింది.

ఈ విజయాలు మనందరికీ ఆనందాన్ని కలిగిస్తున్నాయి. కానీ ఈ ఆనందం కేవలం పతకాల గురించి మాత్రమే కాదు. ఈ విజయాలు మనల్ని నిజమైన విజయం గురించి ఆలోచించేలా చేస్తున్నాయి. క్రీడా రంగం ఇచ్చే ఘనత, గౌరవం, డబ్బు తాత్కాలికమే. అవి స్థిరంగా ఉండవు. నిజమైన విజయం దీని కంటే ఎక్కువ, మరింత గొప్పది మరియు స్థిరమైనది.

మనం జీవించే ప్రపంచం నైతికంగా దిగజారి పోతుంది. ఎల్‌జిబిటిక్యూ+ సమస్యలు, అవినీతి, కుల మత ద్వేషం, అత్యాచారాలు – ఇవన్నీ మానవత్వాన్ని కలుషితం చేస్తున్నాయి. ఈ సమస్యలన్నీ మానవుని పాప స్వభావ ఫలితమేనని గుర్తుంచుకోవాలి.

మానవుని పాప స్వభావ ఫలితంగా మనం పాపంలోనే కూరుకుపోతున్నాము. అయితే, "దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా 5:8). ఈ గొప్ప రక్షకునికి మనం పాపంలోనే చనిపోవడం ఇష్టం లేదు. ఆయన మన కోసం ఈ భూమి మీదకు వచ్చి తన బోధలతో మనలను వెలిగించి, మన పక్షముగా, మన స్థానంలో ఆయన మరణించాడు. ఆయన కార్చిన రక్తం ద్వారా మనకు రక్షణ కార్యం సమాప్తమయింది.


నిజంగా, ఎవరైతే యేసుక్రీస్తు ప్రభువు నందు విశ్వాస ముంచుతారో సమస్త విషాదాలకు కారణమైన పాప స్వభావం నుండి, పాప పర్యవశానం నుండి ఆయన మనలను విడిపిస్తాడు.

యేసు మన కోసం చేసిన త్యాగం ఎవరు ఈ లోకంలో చేయలేదు. మన పాపాల నుండి మనలను రక్షించడానికి ఆయన సిలువపై మరణించడంతోనే కథ ముగియలేదు. ఆయన మళ్ళీ లేచాడు! ఇది మన పట్ల ఆయనకున్న ప్రేమను, పాపం మరియు మరణంపై ఆయనకున్న శక్తిని తెలియజేస్తుంది.

యేసు త్యాగం మరియు పునరుత్థానం కారణంగా, పాప క్షమాపణ పొందడమే కాకుండా, దాని పర్యవశానమును తప్పించుకున్న వారే నిజమైన విజేతలు.

ప్రతి విద్యార్థి ఆయన యొద్దకు రావడం ద్వారా పాప శాపముల నుండి విడుదల పొంది నూతన జీవితం ప్రారంభించవచ్చు. యేసుక్రీస్తు ప్రసాదించిన ఈ అద్భుతమైన విమోచనను వారి జీవితాలలో నిజమైన విజయంగా జరుపుకోవచ్చు.

**– దాసరి రాజేష్**



# అనుకూలత
## యువతకు అనివార్యమైన సామర్థ్యం

"నిన్న నేను తెలివైనవాడిని, కాబట్టి నేను ప్రపంచాన్ని మార్చాలనుకున్నాను. ఈ రోజు నేను వివేకవంతుడిని, అందుకే నన్ను నేను మార్చుకుంటున్నాను." – జెలాలుద్దీన్ రూమీ

ఈ మాటల్లో అంతర్లీనమైన సత్యం సమాజానికి, ముఖ్యంగా యువకులకు చాలా సందర్భోచితం. రూమీ చెప్పినట్లు, "బాహ్య ప్రపంచాన్ని మార్చడానికి ప్రయత్నించే ముందు మనం మనలోని మార్పును తీసుకురావడంపై దృష్టి పెట్టాలి". నిరంతరం మారుతున్న ప్రపంచంలో మనం కూడా మారాలి మరియు అనుకూలత (అడాప్టబిలిటీ) అనేది ఒక అనివార్య నైపుణ్యంగా మారింది.

**అనుకూలత అంటే ఏమిటి?**

అనుకూలత అంటే ఫ్లెక్సిబుల్‌గా ఉండటం, సర్దుబాటు అవ్వడం మరియు మెరుగుపరుచుకోవడం. మరో మాటలో చెప్పాలంటే, ఊహించని పరిస్థితులు లేదా పరిస్థితులలో మార్పులకు సమర్థవంతంగా ప్రతిస్పందించే సామర్థ్యం.

ఊహించని అడ్డంకులు ఎదురైనా, విభిన్న వ్యక్తులతో కనెక్ట్ అవుతున్నా లేదా వేగంగా మారుతున్న పరిస్థితులలోనూ, అనుకూలత అనేది లెక్కలేనన్ని ప్రయోజనాలను కలిగిస్తుంది.

యువకులకు సవాళ్లను ధీటుగా ఎదుర్కోవడానికి, ఎదురుదెబ్బల నుండి నేర్చుకోవడానికి మరియు అడ్డంకులను అవకాశాలుగా మార్చుకోవడానికి శక్తినిస్తుంది. వ్యక్తిగత మరియు విద్య, వృత్తిపరమైన విజయాన్ని సాధించడంలో కీలక పాత్ర వహిస్తోంది.

**అనుకూలత వల్ల వివిధ అంశాలలో అభివృద్ధి చెందవచ్చు**

- **విద్య:** నిరంతరం మారుతున్న విద్యా వ్యవస్థకు అనుకూలంగా మారి, వివిధ రకాలైన సమాచారం మరియు అభ్యాస పద్ధతులను సమర్థవంతంగా గ్రహించడం.
- **కెరీర్:** వేగంగా మారుతున్న వృత్తిపరమైన ప్రపంచంలో, వ్యక్తులు తమను తాము మార్చుకోవడం, కొత్త నైపుణ్యాలను అభ్యసించడం, తమ పనితీరును అభివృద్ధి చేసుకోవడం మరియు మార్పులకు సిద్ధంగా ఉండటం చాలా ముఖ్యం. ఈ విధంగా మాత్రమే ఉద్యోగ ప్రపంచంలో విజయవంతంగా ఉండగలం.
- **సామాజిక సంబంధాలు:** విభిన్న వ్యక్తులతో సమర్థవంతంగా సంభాషించడం, విభిన్న కల్చర్లను గౌరవించడం, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో స్థిరమైన సంబంధాలను ఏర్పరచుకోవడం.
- **ఆత్మీయంగా:** అనుకూలత విశ్వాసం, ప్రార్థన మరియు బైబిల్ అధ్యయనం విషయంలో క్రమంగా ఎదగడానికి సహాయం చేస్తుంది. పరిచర్యలో స్నేహపూర్వకంగా మసులుకోవడానికి, ముందుకు సాగడానికి ఎంతో మేలు చేస్తుంది.

### అనుకూలత నైపుణ్యమును ఎలా పెంపొందించుకోవచ్చు?

అనుకూలత నేటి యువకులకు మరియు వారి భవిష్యత్తుకు ముఖ్యమైన నైపుణ్యం. ఈ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా, వారు వారి పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకొని భవిష్యత్తును సమర్థవంతంగా నిర్మించుకోగలుగుతారు.

అందుకు చేయవలసినవి...

### 1. మార్పును స్వీకరించడం

మార్పు అనేది జీవితంలో అనివార్యమైన భాగం. మనకు తెలిసిన వాటిని విడిచిపెట్టి, తెలియని వాటిలోకి అడుగు పెట్టేలా చేస్తుంది. మార్పుని కోరుకున్నప్పుడు ఇష్టంగా కోరుకోనప్పుడు కష్టంగా ఉంటుంది. రేపు ఎలా ఉంటుందో, నా ఆరోగ్యం ఏమౌతుందో, నాకు జాబ్ వస్తుందా?... అనే భయాలు మనల్ని వెంటాడుతూ ఉంటాయి.

కానీ క్రైస్తవులుగా మనకు తెలియని మన భవిష్యత్ గూర్చి నిరాశ చెందడం సరికాదు. మన చుట్టూ ఉన్న ప్రతిదీ మారుతున్నట్లు అనిపించినా, దేవుడు మారడు. ఆయన నిన్న, నేడు మరియు రేపు ఒకేలా ఉంటాడు. అలాగే మనపై ఆయనకున్న ప్రేమ, బాధ్యత మారవు. కాబట్టి భవిష్యత్తు గూర్చిన భయం మనల్ని స్తంభింప జేయడానికి ప్రయత్నించినప్పుడు, దేవునిపై అధారపడడం ఎక్కువగా చేయాలి.

మార్పుకు అనుగుణంగా మారడం అంత సులభమేమి కాదు. క్రైస్తవ విలువలతో యువకుడిగా జీవించడం అనేది ఒత్తిడితో కూడుకున్నది. మానసికంగా దృఢత్వాన్ని కలిగి ఉండటం అత్యవసరం. దేవుడు మనకు బలమైన ఆధారం, మన దేవుడు మనకు అవసరమైన సాయం చేస్తాడు.

#### ఎ) పరలోక దృక్పథాన్ని అలవరుచుకోవడం

పరలోక దృక్పథాన్ని అలవరుచుకోవడం వల్ల కూడా మార్పును గూర్చిన భయాన్ని జయించగలం. ఈ లోకం శాశ్వత నివాసం కాదు, మనం పరలోక వాసులం, స్వర్గానికి వెళ్ళే మార్గంలో ఉన్నాం అనే దృక్పథాన్ని అలవరుచుకోవడం మనల్ని మరింత క్రీస్తు పోలికగా మార్చబడాలని ప్రేరేపిస్తుంది.

#### బి) మార్పును అవకాశంగా భావించడం

జీవితంలో ఎదురయ్యే కష్టాలను నిశితంగా పరిశీలించినప్పుడు, దేవుడు మనలో, మన ద్వారా ఎలా పనిచేస్తున్నాడో అర్థమవుతుంది. కాబట్టి, ఏదైనా మార్పు దేవునికి దగ్గరవ్వడానికి, ఆయనను బాగా తెలుసుకోవడానికి వచ్చిన ఒక అవకాశమని భావించాలి.

#### సి) బదులుగా మార్పు కోరడం

మనం అస్తవ్యస్తమైన పరిస్థితిలో ఉన్నప్పుడు, మన పరిస్థితులను మార్చమని దేవుని ప్రార్థించడం అలవాటు చేసుకున్నాము కానీ, ఈ ధోరణి మారాలి. జీవితంలో జరిగే మార్పుల వల్ల నిజంగా పోరాడు తున్నట్లు అనిపిస్తే ఆయన సహాయం తీసుకోవడం, మెంటర్ గైడెన్స్ కోరడం తప్పనిసరి.

### 2. సానుకూల మనస్తత్వం

ప్రతికూలతలు ఎదురైనప్పుడు నిలబడే శక్తిని కలిగి ఉంటుంది సానుకూల మనస్తత్వం. వైఫల్యాలు విజయానికి సోపానాలు అని నమ్మే వ్యక్తి ఎప్పుడూ నిరుత్సాహపడడు. సానుకూల ఆలోచనా విధానం కలిగిన వారు ఎదురుదెబ్బల నుండి త్వరగా పుంజుకుంటారు మరియు క్లిష్ట సమయాల్లో కూడా జయించే ప్రేరణతో ముందుకు సాగుతారు.

సానుకూలంగా ఉండటం అంటే నిరంతరం ఆనందంగా ఉండటం లేదా వాస్తవాన్ని విస్మరించడం కాదు. ఇది జీవితంలోని సంఘటనలను ఆశాజనక దృక్కోణం నుండి వీక్షించే ఒక విధానం. అంటే, రోమా 8:28 (దేవుడు తనని ప్రేమించే వారి మేలు కోసం అన్ని విషయాలు సమకుడి జరిగిస్తాడు) లో చెప్పబడిన వాగ్దానాన్ని సంపూర్ణంగా నమ్మడం ద్వారా ఏ పరిస్థితిలోనైనా జరిగే మంచిని చూసేందుకు మనకు శక్తినిస్తుంది.

దేవుని పట్ల కృతజ్ఞతా భావాన్ని అలవరచుకోవడం (1 థెస్స: 5:18), దేవుని ప్రణాళికపై నమ్మకం ఉంచడం (యిర్మీయా 29:11), మంచి సహవాసాన్ని కోరుకోవడం (సామె 27:17), బైబిల్ లేఖనాలను క్రమం తప్పకుండా చదవడం సానుకూల మనస్తత్వాన్ని పెంపొందించడానికి తోడ్పడే అంశాలు.

వాక్యపు వెలుగులో "అడాప్టబిలిటీ" అంటే దేవుని సంకల్పం మరియు ప్రణాళిక ప్రకారం మనల్ని మనం రూపుదిద్దుకునేందుకు సిద్ధంగా ఉండటం. "యెహోవా, నీవే మాకు తండ్రివి

మేము జిగటమన్ను నీవు మాకు కుమ్మరివాడవు మేమందరము నీ చేతిపనియై యున్నాము." (యెషయా 64:8) అనే విశ్వాసించడం ముఖ్యం.

విశాల హృదయం కలిగి దేవుని మార్గంలో పనులు చేయడానికి సిద్ధంగా ఉండటం, "దేవుడు అనుమతిస్తే మేము చేస్తాము" (హెబ్రీ 6:3) అనే అభిప్రాయాన్ని ఏర్పరచుకోవడం ద్వారా సానుకూల మనస్తత్వాన్ని మరింత బలపరచుకోవచ్చు.

సానుకూల మనస్తత్వం మనలో ఆశను రేకేత్తిస్తుంది, విజయం వైపు బాటలు వేయిస్తుంది. జీవితాన్ని సంతోషంగా, సార్థకంగా జీవించడానికి సానుకూల మనస్తత్వం మనకు శక్తినిస్తుంది.

**అనుకూలతలో మాదిరి**

'అనుకూలత' అనేది మనం ఎదుర్కొనే మార్పులకు తగినట్లుగా మనల్ని మనం సర్దుబాటు చేసుకునే సామర్థ్యం. ఈ నైపుణ్యం అనేక రంగాలలో విజయానికి కీలకం. అయితే, మన విశ్వాస జీవితంలో అనుకూలత మరింత కీలకం. ఎందుకంటే, మన జీవితంలో మార్పులు, ఎదురుదెబ్బలు, మరియు కష్టాలు ఎప్పుడూ తప్పవు. ఇలాంటి పరిస్థితుల్లో మనం దేవునితో ఉన్న సంబంధాన్ని బలంగా ఉంచుకునేందుకు అనుకూలత ఎంతో అవసరం. బైబిల్‌లో యోసేపు, పౌలు, యేసుక్రీస్తును గమనించినప్పుడు అనుకూలత గురించి మరింత లోతుగా అర్థం చేసుకోవచ్చు:

**ఎ)యోసేపు: నైతిక విలువలలో రాజీలేదు**

మార్పుకు తగ్గట్టుగా ఎలా మారాలో యోసేపు జీవితం నుండి నేర్చుకోవచ్చు. అతని జీవితం తీవ్రమైన మార్పులకు గురైంది (ఆది 37). సొంత అన్నదమ్ములు కుట్ర చేసి ఎండిన గుంటలో వేశారు, ఐగుప్తుకు బానిసగా అమ్మబడ్డాడు, ఆపైన అన్యాయంగా జైలు పాలయ్యాడు. అయినప్పటికీ, యోసేపు పరిస్థితులకు తగ్గట్టుగా మారడం, దేవునిపై ఆధారపడడం చూస్తాం. అంతేకాదు, నైతిక విలువలలో ఎక్కడా రాజీపడలేదు.

**బి)పౌలు: పరిచర్య కోసం అనుకూలత**

పౌలు అనేక సంస్కృతులలో జీవించాడు, అనేక సవాళ్లను ఎదుర్కొన్నాడు మరియు దేవుని వాక్యం ప్రచారం చేయడానికి తనను తాను అనుకూలంగా మార్చుకున్నాడు. 1 కొరింథీ 9:19-23లో, పౌలు ఇలా అంటాడు: "నేను యూదులకు యూదుడిలా అయ్యాను. ధర్మశాస్త్రము క్రింద ఉన్నవారికి ధర్మశాస్త్రము క్రింద ఉన్నవాడిగా, ధర్మశాస్త్రము లేనివారిని ధర్మశాస్త్రము లేనివాడిగా, బలహీనులను సంపాదించుకొనుటకు బలహీనులకు నేను బలహీనుడనైతిని...". పౌలు, కొత్త సవాళ్లను స్వీకరించడం మరియు కంఫర్ట్ జోన్ నుండి వైదొలిగి కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి, తాను ఉన్న పరిస్థితికి తనని తాను అనుకూలం చేసుకున్నాడు.

**సి) యేసు క్రీస్తు: వినయం మరియు అనుకూలత**

యేసు, దేవుని కుమారుడైనప్పటికీ, మన మధ్య నివసించడానికి మానవునిగా జన్మించాడు. (యోహాను 1:14). ఆయన తనను తాను తగ్గించుకున్నాడు, మనలాగా జీవించడానికి, బాధపడటానికి, మన కోసం మరణించడానికి అనుకూలంగా మార్చు కున్నాడు (ఫిలిప్పీ 2:5-8). మనం మార్పులను ఎదుర్కొన్నప్పుడు, క్రీస్తు ప్రేమను అనుభవించడం మరియు ఆయన వలె అనుకూలతను ప్రదర్శించడం, మన విశ్వాసంలో మరియు జీవితంలో ఎదగడానికి సహాయపడుతుంది.

**ముగింపు**

మన జీవితం ఒక నిరంతర ప్రవాహం. మార్పులు అనివార్యం, అవి కొన్నిసార్లు సముద్రంలో ఒక తుఫానులాగా ఉంటాయి. ఈ మార్పులను సులభంగా స్వీకరించడానికి అనుకూలత ఎంతో కీలకమైనది.

కొత్త కోర్సు ప్రారంభించినప్పుడు, పై తరగతికి వెళ్ళినప్పుడు, లేదా ఒక కొత్త ఉద్యోగంలోకి ప్రవేశించినప్పుడు అనుకూలత అవసరం. ఇదే విధంగా, ఒక కొత్త సంస్కృతిలోకి ప్రవేశించినప్పుడు లేదా కొత్త సంబంధాలను ఏర్పరచుకున్నప్పుడు, మనం అనుకూలతను పెంపొందించుకోవాలి.

అనుకూలతను అభివృద్ధి చేసుకోవడం మార్పులను స్వీకరించే సామర్థ్యాన్ని మాత్రమే కాకుండా మన విశ్వాసం మరియు కెరీర్‌లో ఎదగగల సామర్థ్యాన్ని కూడా అందిస్తుంది. అంతేకాకుండా, ఇది మనల్ని మరింత దృఢంగా, శక్తివంతమైన వ్యక్తులుగా చేస్తుంది.

- డా. బి. ఎర్రన్న,
వీరు భారత్ బయోటెక్‌లో పనిచేస్తున్నారు, హైదరాబాద్



# నిజమైన స్వాతంత్ర్యం

## పాలన మార్పు కాదు, మనసు మార్పు!

"నిజమైన స్వాతంత్ర్యంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వుంటాయి." ఈ మాటలు నేటికి నిజం. అనాడు పలు దేశాలు ఇతర దేశాల నుండి స్వాతంత్ర్యం పొందాయి. అనగా, వారి దోపిడీ నుండి, వారి అణిచివేత నుండి, వారి అధికారం నుండి, వారి అవినీతి నుండి విముక్తి పొందాయి. కానీ, ఈనాడు స్వాతంత్ర్యం పొందిన దేశాలు దేని నుండి స్వాతంత్ర్యం పొందాయో మరల అదే బానిసత్వంలో కొనసాగుతున్నాయి.

"ఉన్నోడు లేని వాని దగ్గర నుండి దోచు కుంటున్నాడు, ఉన్నవాడు లేనివాడు అనే తత్త్వం," "కులం, మతం" - ఇలా చాలా వాటిల్లో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటివి ఎక్కడ కనిపించవు? ఎక్కడ ఉంది ఈ లోపం? కవి గురజాడ అప్పారావు "దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్" అని ఆనాడు అన్నాడు. అనగా, దేశం బాగుండాలి అంటే దేశంలో మనుష్యులు బాగుండాలి. మరి ఈనాడు మనుష్యులు ఎలా ఉన్నారు?

బైబిల్ ఇలా సెలవిస్తుంది, "నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డది". అందుకే ఈనాడు ఎక్కడ చూసినా అరాచకం, మోసం చెయ్యడం, లైంగిక వేధింపులు - ఎక్కడ చూసినా న్యాయం, నీతి, నిజాయితీ కనిపించడం లేదు.

నిజమైన స్వాతంత్ర్యం సంపాదించటానికి మన కట్టడలలో, నియమాలలో అక్షరార్థంగా కొన్ని నియమాలు, నిబంధనలు పెట్టుకుంటే సరి పోదు. ఈనాడు ఒక స్త్రీ ఒంటరిగా ఎక్కడికి వెళ్ళలేకపోతుంది. భయం, అభద్రతా భావం కలిగి జీవిస్తున్నారు.

### నిజమైన స్వాతంత్ర్యంలో ఇవి ఉండాలి

**1. స్వేచ్ఛ:** స్వేచ్ఛ అనేది పరిమితులతో కూడినదిగా ఉంటుంది. అన్నీ చేయవలసినవి కావు. కొన్నిటికి పరిమితులు ఉన్నాయి. దేవుడు మానవుల్ని స్వేచ్ఛగా ఉండటానికి, అభివృద్ధి చెందడానికి సృజించారు. ఒక రోబోలగా సృజించలేదు. దేవుడు మన జీవితంలో కొన్ని బౌండరిస్ పెట్టాడు. అవి దాటనంతవరకు నీవు స్వేచ్ఛగా జీవిస్తున్నట్టు, అవి దాటి నీవు ముందుకెళ్తే అది నీ బానిసత్వమే అవుతుంది. కానీ నీవు అనుకున్నట్టు స్వేచ్ఛ కాదు. అలా మానవులు స్వేచ్ఛ అని తమ బౌండరిస్ దాటి బానిసత్వంలో మునిగిపోతున్నారు.

**2. సమానత్వం:** "అల్ ఆర్ ఈక్వల్" - చట్టం ముందు అందరూ సమానులే అనేది మన ప్రభుత్వాల నినాదం. అధిక కులం వాడు, తక్కువ కులం వాడు, ఉన్నోడు, లేనివాడు, అంటరాని

వాడని తక్కువ చేసి చూడటం – సమాజంలో ప్రతి విధమైన వాటిల్లో ఈ అసమానత్వం చూస్తూనే ఉన్నాము. నిజమైన స్వాతంత్ర్యంలో ఈ అసమానత్వం ఉంటుందా? ఉండదు కదా! "మీలో ఎవడైనను గొప్పవాడై యుండగోరిన యెడల వాడు మీకు పరిచారము చేయువాడై యుండ వలెను మరి యు మీలో ఎవడైనను ప్రముఖుడై యుండగోరిన యెడల, వాడు అందరికి దాసుడై వుండవలెను" అని ప్రభువైన యేసుక్రీస్తు వారు తన శిష్యులకు సమానత్వం గురించి చెప్తూ ఎలా తగ్గించుకోవాలో, స్థాయిల గురించి ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఉండాలని బోధించారు. ఈ విధంగా ప్రతివారు ప్రతివానితో తనకంటే యోగ్యునిగా ఎంచుకుంటే అసమానత్వం పోయి ప్రతి మానవుడు సమానమనే భావన పెరిగి మంచి విలువలు కలిగి జీవించగల రు.

**3. న్యాయం:** "న్యాయమునుబట్టి నీ పొరుగువానికి తీర్పు తీర్చవలెను" – లేవీ 19:15 వచనం న్యాయం యొక్క ప్రాముఖ్యతను స్పష్టంగా వెల్లడిస్తుంది. సమాజంలో అందరికీ సమానంగా చట్టం అమలు చేయడమే న్యాయం. బలవంతులు తమ అధికారాన్ని దుర్వినియోగపరచుకోకుండా నిరోధించడం ద్వారా న్యాయం శాంతిని కాపాడుతుంది.

న్యాయం, చట్టాన్ని ఉల్లంఘించిన వారికి పరిణామాలు ఎదుర్కొనేలా చేస్తుంది. ఈ పరిణామాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ తెలిసినప్పుడు, ఇతరులు అదే తప్పులను పునరావృతం చేయడం తగ్గుతుంది. న్యాయం ద్వారా సమాజం క్రమ బద్ధంగా, సురక్షితంగా ఉంటుంది.

సామాజిక క్రమం కొనసాగడానికి న్యాయం అవసరం. న్యాయం లేని సమాజంలో అరాచకత్వం, అన్యాయం, హింసలు వ్యాపిస్తాయి. న్యాయం సమాజాన్ని ఒకటిగా ఉంచుతుంది మరియు ప్రజలకు భద్రతను కల్పిస్తుంది.

న్యాయం, మనం దేవుని చిత్తాన్ని నెరవేర్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దేవుడు న్యాయవంతుడు. ఆయన తీర్పులు ఎల్లప్పుడూ సరైనవే. న్యాయం ఆయనలో అంతర్భాగం మరియు ఆయన సృష్టిని న్యాయంగా పరిపాలిస్తాడు.

**4. నీతి:** ""నీతి" ఒక విస్తృతమైన పదం, దీని అర్థం వ్యక్తుల, సమాజాల మరియు సంస్కృతుల ప్రకారం మారుతూ ఉంటుంది. ఒకరికి సరైనది మరొకరికి తప్పు కావచ్చు. అయితే, యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుట ద్వారా మాత్రమే నిజమైన నీతిని కనుగొంటామని బైబిల్ బోధిస్తుంది. ఆయన యందు విశ్వాసముంచి, ఆయన మాటకు లోబడినప్పుడు నీతిగా జీవించగలం.

ఏ సమాజానికైన నీతి చాలా అవసరం. నీతి లేని సమాజం అస్తవ్యస్తంగా, అన్యాయంగా మారుతుంది. మరియు విభజన, అసమానత, హింసకు దారి తీస్తుంది. నీతి నియమాలు సమాజానికి శాంతి, భద్రత మరియు సామరస్యాన్ని కల్పిస్తాయి. ఇంకా, వ్యక్తుల మధ్య నమ్మకం మరియు సహకారాన్ని ఏర్పరుచుకోవడానికి సహాయపడతాయి.

**ముగింపు**

ఈ నాలుగు విలువలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి మరియు వాటిలో ఏ ఒకటి లేకపోయిన నిజమైన స్వాతంత్ర్యం సాధ్యం కాదు. సమాజం ఈ విలువలను పాటించినప్పుడే విజయవంతమవుతుంది, అందరికీ నిజమైన స్వాతంత్ర్యం అందుతుంది.

**– శివ కుమార్,**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్, సిద్దిపేట**

* * * * * *

## Hyderabad Student Resource Centre

Let the favor of the Lord our God be upon us, and establish the work of our hands upon us; yes, establish the work of our hands! Psalm 90:17.



Dear brothers and sisters in Christ,

Greetings in the precious and holy name of our Lord and Savior, Jesus Christ. We are happy to inform you that property registration was completed on June 18, 2024. Please pray for the necessary restructuring and renovation to meet our needs.

**- Hyderabad Property Committee**

UESI TELANGANA

# REGCON - 2024

## THEME: SEEK, SHINE & SERVE (MATT 6:13, MATT 5:16)

| Region | CENTRAL TELANGANA | NORTH TELANGANA | EAST TELANGANA | WEST TELANGANA | SOUTH TELANGANA |
|---|---|---|---|---|---|
| Dates | 10-13 OCT 2024 | Oct-24 | 10-13 OCT 2024 | 08-11 OCT 2024 | 09-12 OCT 2024 |
| Venue | Dr. Emil Jebasingh Dhyana Nilayam (The Good Samaritans ) Bus Stop, Yadadri, Bhongir Dist. | To be conformed | To be conformed | UESI TG Study Centre (Jangampet) | Little Flower High School (Nagarkurnool) |
| Keynote Address | Mr. Diwakar Reddy (Hyd.) | Mr.B.R. Ravindranath (Mancherial) | Prof. Anand Raj (Warangal) | Mr. Hanoch B Anand (Nizamabad) | Mrs.Sujatha Ramesh (Kodad) |
| Expositions | Mr. Sudheer Kumar Gaddam (National Staff, Delhi) | Mr. Sudheer Kumar Gaddam (National Staff, Delhi) | Mr. Aaron Rajinikanth (Hyd.) | Mr. Kodandaram (Hyd.) | Dr.P.John Paul (Hyd.) |
| Devotions | Mr. B.M. Joseph (Markapur) | Mr. P Siraj (Vijayawada) | Mr. Prem Kumar (Staff, AP) | Mr.David Rajkumar (Guntur) | Mr.Ranganadham (Vizag) |



# భారతదేశ స్వాతంత్ర్యం క్రైస్తవ నాయకత్వం

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచాయి. మన క్రైస్తవ సమాజం దేశానికి చేసిన సేవల గురించి చట్టబద్ధంగా గర్వపడటానికి చాలాకారణాలు ఉన్నాయి. స్వాతంత్ర్యానికి ముందు మరియు తరువాత భారతదేశ జనాభాలో 2.3 శాతం మందిగా ఉన్న క్రైస్తవులు విశిష్టమైన రీతిలో దేశ అభివృద్ధికి దోహదపడ్డారు. భారతదేశ అభివృద్ధి యొక్క ప్రతి రంగంలో ముఖ్యంగా పేదల అభివృద్ధిలో క్రైస్తవ సంఘం కీలక పాత్ర పోషిస్తోంది. కాని భారత దేశంలోని సంఘం సురక్షితంగా లేదు. ముఖ్యంగా కొన్ని సంస్థలు క్రైస్తవ సమాజాన్ని దూషిస్తూ, వారిని హింసలకు గురిచేస్తున్నాయి. విద్య, ఆరోగ్యం మరియు సామాజిక రంగాలలో ప్రధాన సహకారం ఉన్నప్పటికీ, ద్వేషపూరిత రాజకీయాలు మరియు దుర్మార్గపు ప్రచారాల కారణంగా క్రైస్తవ సమాజం అభద్రతలో ఉంది. దురదృష్టం ఏమిటంటే, సమాజంపై దాడి చేసే వారు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మరియు ఆదివాసీలు, దళితుల అభివృద్ధి పోరాటాలలో ముందంజలో లేరు. చరిత్రను గమనిస్తే క్రైస్తవ సమాజం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన శక్తులతో జతకట్టడంలో చురుకుగా ఉందని తెలుసు కోగలం.

## క్రైస్తవ్యం పాశ్చాత్యం కాదు

క్రైస్తవ మతం పాశ్చాత్య మతం అనేది ఒక ఆధారం లేని ఆరోపణ. జీసస్ జన్మస్థలం ఐరోపాలో కాదు, మధ్యప్రాచ్యంలో ఉంది. భారతదేశాన్ని క్రైస్తవ మతంలోకి మార్చడంలో క్రైస్తవులు బ్రిటిష్ వారితో జతకట్టారనే ఆరోపణకు వ్యతిరేకంగా, ప్రారంభ మిషనరీలకు మరియు వలసవాదులకు ఎటువంటి సంబంధాలు లేవని వాదించవచ్చు. బ్రిటిష్ పాలకులు క్రైస్తవులు కాదు, అయితే వారికి విశ్వాసం ఉండవచ్చు. వారి లక్ష్యం మతం మార్చడం కాదు, ప్రపంచ వ్యాప్తంగా కాలనీలను సృష్టించడం. వారు ఆర్థిక లక్ష్యంతో వచ్చారు మరియు మతపరమైన లక్ష్యంతో కాదు. చర్చి ఆఫ్ సౌత్ ఇండియా లేదా భారతీయ క్రైస్తవులు బ్రిటిష్ వారి నుండి ఎలాంటి అనుగ్రహాన్ని పొందలేదు. మొదటి నుండి వలసవాదులు మతాన్ని ప్రోత్సహించడానికి నిరాకరించారు. వారు మిషనరీ సంస్థలతో జతకట్టవలసి వస్తే తమ ఆర్థిక లక్ష్యం విఫల మవుతుందని కూడా వారు ఆందోళన చెందారు. బ్రిటీష్ మరియు ఇతర వలసవాదుల ప్రధాన లక్ష్యం మతమార్పిడి అయితే, దేశంలో కేవలం 2.3 శాతం కంటే ఎక్కువ మంది క్రైస్తవులు ఉండాలి.

## క్రైస్తవ్యం మరియు జాతీయవాదం

బ్రిటిష్ పాలనను పూర్తిగా వ్యతిరేకించిన మొదటి వ్యక్తి బ్రిటిష్ క్రైస్తవ మతగురువు, చార్లెస్ ఫ్రీర్ ఆండ్రూస్ (ఫిబ్రవరి 12, 1871–ఏప్రిల్ 5, 1940), చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు చెందిన ఒక సంఘ కాపరి, మిషనరీ, విద్యావేత్త మరియు సంఘ సంస్కర్త. అతడు మహాత్మా గాంధీ యొక్క సన్నిహిత మిత్రుడు. గాంధీ పౌర హక్కుల పోరాటానికి నాయకత్వం

వహిస్తున్న దక్షిణాఫ్రికా నుండి భారతదేశానికి తిరిగి వచ్చేలా గాంధీని ఒప్పించడంలో ఆయనదే బాధ్యత అని చెప్పబడింది. 1906 నాటికి భారత జాతీయ కాంగ్రెస్ కార్యకలాపాలలో ఆయన పాలు పంచుకున్నారు మరియు మద్రాసులో 1913 పత్తి కార్మికుల సమ్మెను పరిష్కరించడానికి కూడా సహాయం చేశాడు.

బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ వాదానికి పూర్తి మద్దతునిచ్చిన క్రైస్తవ మిషనరీలు ఉన్నారు. ఈ మిషనరీలలో బాగా తెలిసిన పేర్లు: స్టాన్లీ జోన్స్, జె.సి.విన్సో, వారియర్ ఎల్విన్, రాల్ఫ్ రిచర్డ్ కీదాన్ మరియు ఎర్నెస్ట్ ఫారెస్టర్-పాటన్. స్వాతంత్ర్య పోరాటానికి మద్దతు ఇచ్చినందుకు కొంతమంది మిషనరీలను భారతదేశం నుండి బహిష్కరించారు.

## ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో క్రైస్తవ నాయకులు

క్రైస్తవ నాయకుల ప్రభావం 1885 నుండి భారత జాతీయ కాంగ్రెస్ యొక్క వివిధ సమావేశాలలో ఆకట్టుకుంది. రెవ.కాలిచరన్ బెనర్జీతో పాటు లాహోర్ నుండి జి.సి.నాథ్, మరియు మద్రాస్ (ప్రస్తుత చెన్నై)కు చెందిన పీటర్ పాల్ పిళ్ళై, 1888 మరియు 1891 మధ్య కాంగ్రెస్ యొక్క నాలుగు సమావేశాలలో భారత క్రైస్తవులకు ప్రాతినిధ్యం వహించారు మరియు దాని ద్వారా ఏర్పడిన కాంగ్రెస్‌లో ప్రారంభ సంవత్సరాల్లో ప్రముఖ నాయకులుగా వ్యవహరించారు. 1889లో, భారతీయ ఉపాధ్యాయులు జాతీయ ఉద్యమాలలో పాల్గొనకుండా నిషేధించబడాలనే తీర్మానాన్ని వారు తీవ్రంగా నిరసించారు.

1887లో జరిగిన కాంగ్రెస్ యొక్క మూడవ వార్షిక సమావేశంలో పాల్గొన్న 607 మందిలో, 15 మంది క్రైస్తవులు, మరియు అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించిన వారిలో మధు సుధాన్ దాస్ (1848-1934, 'ఉత్కల్ గౌరాబ్' అని పిలుస్తారు), ఈయన ఒడిశా క్రైస్తవ సంఘానికి చెందిన ప్రసిద్ధ నాయకుడు. భారతీయ క్రైస్తవుల సంఖ్య మరియు ప్రభావం తరువాత జరిగిన కాంగ్రెస్ సమావేశాలలో ఆకట్టుకుంది. 1889 కాంగ్రెస్‌లో, పది మంది మహిళా ప్రతినిధులలో, ముగ్గురు క్రైస్తవులు: పండిత రామాబాయి సరస్వతి (1858-1922), శ్రీమతి ట్రయంబక్ మరియు శ్రీమతి నికాంబే ఉన్నారు.

## స్వరాజ్ ఉద్యమంలో క్రైస్తవులు

1930లో, భారతీయ క్రైస్తవుల ప్రధాన సమావేశం బొంబాయిలో జరిగింది, అక్కడ వారు అనేక తీర్మానాలను ఆమోదించారు; భారతదేశం పూర్తి స్వరాజ్యం కోసం పోరాడలని వారు తీర్మానించారు. 1931లో, రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ కోసం మహాత్మా గాంధీ బయలుదేరిన సందర్భంగా, వారు ఒక మెమోరాండం సమర్పించారు.

Titus Theverthundiyil | Violet Alva | Kali Charan Bannerjee | Pandita Ramabai | J.C. Kumarappa



Amrit Kaur | Tristao de Braganca Cunha | Accamma Cherian | Joachim Alva | Annie Mascarene

1944లో భారత దేశంలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ చర్చిల సమావేశంలో, కౌన్సిల్ 'యుద్ధానంతర భారతదేశంలో చర్చ్ అండ్ స్టేట్' పై ఒక ప్రకటనను వెలువరించింది. స్వరాజ్ ఉద్యమం (the Swaraj Movement 1905). సహాయ నిరాకరణ ఉద్యమం (the Non Co-operation Movement 1920), శాసనోల్లంఘన క్రైస్తవులు చురుకుగా పాల్గొనిన రికార్డులు ఉన్నాయి. 1920ల నుండి, అనేక క్రైస్తవ సంస్థలు మరియు సంస్థలు స్వాతంత్ర్య ఉద్యమానికి పూర్తి సంఘీభావం వ్యక్తం చేసి తీర్మానాలను ఆమోదించాయి. వారిలో కొందరు బ్రిటిష్ వలస ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఉద్యమాలలో కూడా పాల్గొన్నారు. చర్చిలు స్థాపించిన ఉన్నత విద్యా సంస్థల యొక్క అనేక మంది విద్యార్థులు స్వరాజ్ ఉద్యమంలో చురుకుగా ఉన్నారు మరియు ఈ సంస్థలు తమ విద్యార్థులకు మద్దతు ఇచ్చాయి.

### క్రైస్తవ సంస్కరణలు

సతి, అంటరానితనం, కుష్ఠురోగులను చంపడం మరియు పసి బిడ్డల బలితో సహా భారతదేశంలో కొనసాగుతున్న సాంఘిక దురాచారాల పట్ల మొదటి నుండి మిషనరీలు దృష్టి సారించారు. విలియం కేరీ 1793లో వచ్చినప్పటి నుండి శిశుహత్య, సతి మరియు అంటరానితనం సమస్యలపై చురుకుగా పోరాడారు. ఒకవైపు అధికారంలో ఉన్న వారితో మరియు అధికారంలో లేనివారితో తనకున్న సంబంధాలను ఉపయోగించుకుని, అలాంటి పద్ధతులను చట్ట విరుద్ధంగా ప్రకటించాలని ప్రచారం చేస్తూనే, మరోవైపు మానవతా ఆందోళనకు సంబంధించిన విషయాలపై ప్రజాభిప్రాయాన్ని తెలియజేయడానికి తన ప్రచురణలను ఉపయోగించుకున్నాడు. 1814 నాటికి రామ్ మోహన్ రాయ్ సతికి వ్యతిరేకంగా ప్రచారంలో విలియం కేరీకి తన మద్దతును ఇచ్చాడు. ఆ దినాలలో జరిగిన 438 వితంతువుల దహనానికి సంబంధించిన వివరాలతో సాయుధమయ్యారు, కేరీ మరియు అతని సెరంపూర్ సహచరులు చట్టం ద్వారా ఈ ఆచారాన్ని నిషేధించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సంపన్న వర్గాల హిందూ నాయకుల నుండి తీవ్ర వ్యతిరేకత కారణంగా మొదట్లో చాలా తక్కువ పురోగతి సాధించినప్పటికీ, చివరికి ప్రజాభిప్రాయం సనాతన హిందువులకు వ్యతిరేకంగా మారింది. 1829లో లార్డ్ విలియం బెంటింక్ చివరకు ఈస్ట్ ఇండియా కంపెనీ సతిని నిషేధిస్తూ ఒక ఉత్తర్వుపై సంతకం చేశాడు.

మానసిక మరియు శారీరక వికలాంగుల కోసం చర్చి సంస్థలను ఏర్పాటు చేసింది. కాథలిక్ మరియు ప్రొటెస్టంట్ క్రైస్తవులు భారతదేశం అంతటా వదిలివేయబడిన, దుర్వినియోగం చేయబడిన మరియు దోపిడీకి గురైన వారి కోసం అనేక గృహాలను స్థాపించారు. బాల్య వివాహాల ఆచారానికి వ్యతిరేకంగా క్రైస్తవ సంఘం పోరాడింది. 1929లో బాల్య వివాహాలపై నిషేధం విధించిన తర్వాత, చర్చి వితంతు పునర్వివాహానికి ఆమోదం తెలిపేందుకు గట్టి ప్రయత్నం చేసింది. దీనికి పరిష్కారమైన స్త్రీ విద్యను ప్రోత్సహించింది. క్రైస్తవ సంస్కరణలలో భాగంగా క్షయ రోగులకు మరియు కుష్టు వ్యాధి సోకిన వారి కోసం శానిటోరియంలను ఏర్పాటు చేయడం కూడా జరిగింది.

### గ్రామీణాభివృద్ధి

క్రైస్తవ సంఘం ముఖ్యమైనదిగా భావించే మరొక అంశం గ్రామీణాభివృద్ధి. అలహాబాద్ (అలహాబాద్ వ్యవసాయ కళాశాల) మరియు తమిళనాడులోని సేలం సమీపంలో రెండు వ్యవసాయ కళాశాలల స్థాపనతో "గ్రామీణ పునర్నిర్మాణం" కోసం ప్రయత్నాలు జరిగాయి. బాసెల్ మిషన్, మంగుళూరు లోని తన ప్రధాన కార్యాలయం నుండి తన పనిని ప్రారంభించింది, గ్రామ గృహ నిర్మాణాన్ని మెరుగు పరచడానికి చౌకైన టెర్రకోట టైల్స్ మరియు ఇతర సంబంధిత ఉత్పత్తుల తయారీని భారత దేశంలోకి పరిచయం చేయడంలో ప్రసిద్ధి చెందింది. ఇటువంటి పలకలు ఇప్పటికీ ప్రసిద్ధి చెందాయి, వాటిని ఎవరు ఉత్పత్తి చేసినా, మిషన్ టైల్స్ అని పిలుస్తారు.

క్రైస్తవ సంఘం ప్రభావాన్ని చూపిన మరొక అంశం స్త్రీ విద్య. ఈ పనిలో ఎక్కువ భాగం ప్రారంభ మిషనరీల భార్యలు మరియు ఒంటరి మహిళా మిషనరీలచే నిర్వహించబడింది. అనేక గ్రామాలలో అణగారిన వర్గాలకు విద్య మరియు ఉపాధి కల్పించడంలో క్రైస్తవులు మొట్టమొదట ఉన్నారు.

### ఆధునిక విద్య యొక్క మూలకర్తలు

భారతదేశానికి క్రైస్తవ సంఘం అందించిన ఇతర

ప్రధాన సహకారం ఏమిటంటే, స్వాతంత్ర్యానికి ముందు మరియు తరువాత యువతీ యువకులు ఆధునిక విద్యను పొందారు. వీరిలో చాలా మందికి సేవ మరియు నిజాయితీ యొక్క సందర్భాలు ఉన్నాయి. యేసు స్ఫూర్తి ఆధారంగా ఈ సంస్థలు సమతావాదం మరియు మానవ సంఘంలో సభ్యులుగా ఉండే విద్యార్థులను కలిగి ఉన్నాయి. నేటికీ క్రిస్టియన్ కళాశాలలు దేశంలోని అత్యుత్తమ ర్యాంకులను కలిగి నాణ్యమైన విద్యకు ప్రసిద్ధి చెందాయి.

భారతదేశంలోని అనేక తరాల క్రైస్తవేతర, అలాగే క్రైస్తవులు, ఉన్నత వర్గాలు మరియు సామాన్యులకు విద్యనందించాయి. కొన్ని మతవాద సంస్థలు ఆరోపించినట్లుగా, ఈ సంస్థలు చేసే మత మార్పిడుల గురించి వ్యవస్థలోని వారికి ఎటువంటి ఫిర్యాదులు లేవు. పాఠశాలలకు తోడుగా ప్రింటింగ్ ప్రెస్లు వచ్చాయి, ఇవి అన్ని రకాల సాహిత్యం వ్యాప్తికి సహాయపడుతున్నాయి. పాఠ్యపుస్తకాలు, నిఘంటువులు మరియు వ్యాకరణాల తయారీకి మరియు విద్యాభివృద్ధికి అత్యుత్తమ కృషి చేసినందుకు భారతదేశం మిషనరీలకు రుణపడి ఉంది.

## క్రైస్తవులు మరియు ఆరోగ్య సంరక్షణ

క్రైస్తవులు భారతదేశం యొక్క ఆరోగ్య సంక్షేమం మరియు వైద్య రంగంలో గణనీయమైన సహకారం అందించారు. పంతొమ్మిదవ శతాబ్దంలో వివిధ రకాల వైద్య సంస్థలు భారతదేశం అంతటా స్థాపించబడ్డాయి. వీటిని దాదాపు ప్రతి మిషనరీ సంస్థ ఏర్పాటు చేసింది. వీటిలో రెండు అంతర్జాతీయంగా గుర్తింపు పొందాయి. మొదటిది, క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్, లుధియానా, 1893లో డాక్టర్ ఎడిత్ బ్రౌన్ చేత స్థాపించబడింది మరొకటి, క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్, వెల్లూర్, డాక్టర్ ఇడా స్కడ్డర్ యొక్క రోడ్సైడ్ క్లినిక్‌ల నుండి మొదట 1895లో ప్రారంభమైంది. ఈ రెండు ఆసుపత్రులు మొదట మహిళలకు మరియు తరువాత పురుషుల కోసం ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి ప్రభుత్వ గుర్తింపు పొందిన వైద్య కళాశాలలుగా పేరుపొందాయి. చర్చి అనుబంధ సంస్థలు ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రుల ద్వారా లక్షలాది మంది యొక్క సాధారణ ఆరోగ్యాన్ని పరిరక్షించి పునరుద్ధరించారు. గ్రామాల స్థాయిలో, అనారోగ్యంతో మరియు బాధలను నయం చేయడానికి అనేక మారుమూల ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలతో చర్చి పనిచేసింది. నేటికి కూడా దేశం యొక్క మారుమూల ప్రాంతాల్లో క్రైస్తవ సంస్థలు వైద్య పరిచర్యను కొనసాగిస్తున్నాయి.

## క్రైస్తవులు మరియు గిరిజనులు


ఈశాన్య భారతదేశంలోని గిరిజనులు ఈనాడు ఒక గౌరవాన్ని మరియు గుర్తింపును సంపాదించడానికి మూల కారణం అక్కడ క్రైస్తవ మిషనరీలు చేసిన పరిచర్య. అదేవిధంగా జార్ఖండ్ యొక్క గిరిజనులు కూడా చర్చి యొక్క కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలియజేస్తారు. ఈ ప్రాంతాలలో చర్చి యొక్క సంస్థలలో విద్య ఫలితంగా జాతీయ ముద్ర వేయ గలిగిన అనేక దళిత నాయకులు ఉన్నారు.

## ముగింపు

క్రైస్తవ సమాజం చాలా తక్కువగా ఉన్నప్పటికీ, అనేక సామాజిక, వేదాంత, వైద్య మరియు విద్యా సంస్థల ద్వారా దేశ నిర్మాణాలకు ఎంతో సహకారాన్ని ఇచ్చింది. హేతుబద్ధత మరియు మానవతావాదం యొక్క దృక్పథంతో "నిజమైన' ఆధునిక 'భారతీయులను" సృష్టించడంలో క్రైస్తవ సంఘానికి ఖచ్చితంగా ముఖ్యమైన పాత్ర ఉంది. సాయుధ దళాలు మరియు పౌర సేవలు, విద్య మరియు పోలీసులు, సైన్స్ మరియు పరిపాలన, క్రీడలు మరియు వైద్యం, సామాజిక సేవ మరియు రాజకీయాలు మొదలగు సేవల్లో దేశానికి సేవ చేసింది. పేదలకు నిర్మాణాత్మకంగా సేవ చేయుడానికి మరియు అట్టడుగు వర్గాలకు అధికారం ఇవ్వడానికి క్రైస్తవ సంఘం ఎంతో కృషి చేసింది. స్వాతంత్ర్యానికి ముందు క్రైస్తవ సామాజిక కార్యక్రమాలలో ఎక్కువ భాగం విదేశీ మిషనరీలు మార్గదర్శకత్వం వహించారు మరియు స్వాతంత్ర్యం తరువాత భారత క్రైస్తవులు వాటిని కొనసాగించారు వారికి అప్పగించిన వారసత్వాన్ని కూడా గుణించారు. ఆ విధంగా దేశభక్తి క్రైస్తవ ధర్మంగా కొనసాగుతోంది.

**(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)**

**-రూత్ వినయ్, ప్రగతినగర్, హైదరాబాద్**



# హెర్మన్ గుండర్ట్
# (1814-1893)

## మలబార్ ప్రాంతానికి మిషనరీ

మేరి హైదరాబాద్‌లోని ఒక సీనియర్ లేడీ గ్రాడ్యుయేట్. ఆమెకు మిషనరీ జీవిత గాథలు చదవడం మరియు తన వద్దకు వచ్చే స్టూడెంట్స్‌కు వివరించడం ఎంతో ఇష్టం. ప్రతి శనివారం తనతో కొద్ది సమయం ప్రార్ధనలో గడపడానికి వచ్చే జ్యోతికి చెప్పిన ఈ వారం మిషనరీ కథని వారి సంభాషణ ద్వారా మనం కూడా తెలుసుకుందాం.

**మేరి అక్క:** గుడ్ మార్నింగ్ జ్యోతి... ఈ రోజు మనము హెర్మన్ గుండర్ట్ అనే మిషనరీ యొక్క జీవితం మరియు రచనలను గురించి తెలుసు కోబోతున్నాము. అతనెవరో నీకు తెలుసా?

**జ్యోతి:** గుడ్ మార్నింగ్ మేరి అక్క. నేను ఆయన గురించి ఇంతవరకు వినలేదు. ఇంతకీ ఆయన ఎవరు?

**మేరి అక్క:** హెర్మన్ గుండెర్ట్ ఒక జర్మన్ మిషనరీ, భాషావేత్త మరియు పండితుడు. అతను మలయాళ భాష మరియు సాహిత్యానికి గణనీయమైన కృషి చేశాడు. ఇతడు 1836 నుండి 1859 వరకు భారతదేశంలో నివసించాడు.

**జ్యోతి:** నాకు చాలా ఆసక్తికరంగా అనిపిస్తుంది. అసలు అతను ఏ దేశానికి చెందినవాడు? ఇండియాకు ఎలా వచ్చాడు?

**మేరి అక్క:** గుండర్ట్ 1814లో జర్మనీ దేశంలోని స్టుట్ గార్ట్ నందు జన్మించాడు. ఆయన తన తల్లిదండ్రులు క్రైస్తవ సంఘ కార్యక్రమాలలో చురుకుగా పనిచేసేవారు, ముఖ్యంగా బైబిల్ సొసైటీకి కార్యదర్శిగా ఉన్న తన తండ్రిచే ఎంతో ప్రభావితుడయ్యాడు. లాటిన్, గ్రీక్, హీబ్రూ, ఇంగ్లీష్, ఫ్రెంచ్ వంటి వివిధ భాషలు మరియు ఇతర శాస్త్రాలను గుండర్ట్ అధ్యయనం చేశాడు. 1835లో భారతదేశంలో ఉన్న ఆంటోన్ గ్రోవ్స్ అనే మిషనరీ పిల్లలకు ప్రైవేట్ టీచర్‌గా ఉండటానికి ఒప్పుకోవడంతో ఆ దేశానికి మిషనరీగా వెళ్లాలనే కోరిక నెరవేరింది.

**జ్యోతి:** ఓహ్ అది ఎంత గొప్ప ప్రయాణం! ఇండియా వచ్చాక అతడు ఏం చేశాడు?

**మేరి అక్క:** గుండర్ట్ 1836లో మద్రాసుకు చేరుకున్నాడు. మొదట్లో కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నాడు. గ్రోవ్స్ పిల్లలు అధ్యయనం పట్ల అంత ఆసక్తి చూపలేదు. అతడు దక్షిణ భారతదేశం అంతటా పర్యటించి, అక్కడి పాటలు మరియు సాహిత్య రచనలను సేకరించాడు. చివరికి, అతను ఉత్తర మలబార్ ప్రాంతానికి వెళ్లి వివిధ భాషలు మరియు సాహిత్య ప్రాజెక్టులపై పనిచేయడం ప్రారంభించాడు.

**జ్యోతి:** అతను ఎలాంటి ప్రాజెక్టులపై పనిచేశాడు వివరంగా చెప్తారా?

**మేరి అక్క:** మలయాళ సాహిత్య రంగంలో ఆయన చేసిన కృషి చాలా ప్రాముఖ్యమైనది. అతడు మొదటి మలయాళ నిఘంటువును రూపొందించాడు, మలయాళ సామెతలను సేకరించాడు మరియు మలబార్ యొక్క చరిత్రను, చారిత్రిక గ్రంథాల అనువాదాలను రచించిన మొదటి వ్యక్తి. ఈ ప్రాంత చరిత్రపై అమూల్యమైన వ్యాఖ్యానాలను అందించాడు.

**జ్యోతి:** గుండర్ట్ మళయాళం ఎలా నేర్చుకున్నాడు, ఆ భాషలో ప్రావీణ్యం ఎలా సంపాదించగలిగాడు?

**మేరి అక్క:** గుండర్ట్‌కు భాషలపై పట్టుంది. భారత దేశానికి వెళ్ళేటప్పుడు బెంగాలీ, సంస్కృతం నేర్చుకున్నాడు మరియు తన సముద్రయానంలో హిందుస్తానీ మరియు తెలుగు నేర్చుకున్నాడు. దక్షిణ భారతదేశంలోని వివిధ ప్రాంతాల గుండా ఆయన చేసిన ప్రయాణం స్థానిక భాషలు మరియు సంస్కృతులను నేర్చుకోవడానికి సహకరించింది, ఆ విధంగా మలయాళంలో కూడా ప్రావీణ్యం సాధించాడు.

**జ్యోతి:** ఈ ప్రాజెక్టుల్లో ఆయన ఒంటరిగా పనిచేశారా?

**మేరి అక్క:** లేదు, అతను థామస్ హార్వే బాబేర్ మరియు హెన్రీ వాలెంటైన్ కొనోలీ వంటి ఆనాటి అనేక ఇతర ప్రముఖ వ్యక్తులతో కలిసి పనిచేశాడు. ఆయనకు స్థానిక రాజులు, పండితుల మద్దతు కూడా ఉంది మరియు అతని భార్య జూలీ డుబోయిస్ కూడా ఎంతో ప్రోత్సాహకరంగా ఉండేది. ఆమె కూడా ఒక అంకితభావం కలిగిన మిషనరీ.

**జ్యోతి:** మలయాళ సాహిత్యంపై ఆయన ఎంతో ప్రభావం చూపినట్లు అనిపిస్తుంది. ఆయన ఏవైనా సవాళ్లను ఎదుర్కొన్నారా?

**మేరి అక్క:** ఖచ్చితంగా ఎదుర్కొన్నారు. అతను ఆరోగ్య సమస్యలు, సాంస్కృతిక సవాళ్లు మరియు కొన్ని స్థానిక సమూహాల నుండి ప్రతిఘటనను కూడా ఎదుర్కొన్నాడు. ఇన్ని అడ్డంకులు ఎదురైనా ఆయన అంకితభావం ఏమాత్రం తగ్గలేదు. అనారోగ్యం కారణంగా 1859లో జర్మనీకి తిరిగి వెళ్ళే వరకు అతను తన ప్రాజెక్టులపై పనిచేయడం కొనసాగించాడు.

**జ్యోతి:** అతను జర్మనీకి తిరిగి వెళ్ళిన తర్వాత ఏమి జరిగింది?

**మేరి అక్క:** జర్మనీకి తిరిగి వెళ్ళిన తరువాత, గుండర్ట్ తన సాహిత్య కృషిని కొనసాగించాడు. ఆయన తన నిఘంటువును సవరించి, అనువాదాలపై పనిచేసి, మలయాళ సాహిత్యంపై మరెన్నో రచనలు ప్రచురించారు. అతను 1893లో మరణించాడు.

కాని అతని వారసత్వం కేరళలో కొనసాగుతోంది, అక్కడ ఆయనను ప్రేమగా స్మరించుకుంటారు మరియు గౌరవిస్తారు.

**జ్యోతి:** హెర్మన్ గుండర్ట్ మరియు అతని భార్య జూలీ డుబోయిస్ గుండర్ట్ భారతదేశంలో ఎటువంటి మిషనరీ పరిచర్యను చేశారు?

**మేరి అక్క:** వారు ముఖ్యంగా ఉత్తర మలబార్ మరియు ఉత్తర కనరా (కర్ణాటక) ప్రాంతాలలో మిషనరీ ప్రయత్నాలకు గణనీయమైన సహకారం అందించారు. వాటిలో

**1. విద్యా కార్యక్రమాలు**

- స్థానిక ప్రజలకు విద్యను అందించడంపై దృష్టి సారించి వివిధ ప్రాంతాల్లో పాఠశాలలను ప్రారంభించారు.
- మళయాళంలో పాఠ్యాంశాలను అనువదించడం మరియు ప్రచురించడంపై దృష్టి సారించడం, అక్షరాస్యత వ్యాప్తిని సులభతరం చేయడం.

**2. సాహిత్య రచనలు**

- ''కెరలోల్పతి'', ''కేరళవళము'' వంటి ముఖ్యమైన మళయాళ గ్రంథాలను అనువదించారు.
- మొట్టమొదటి మలయాళ-ఆంగ్ల నిఘంటువును సృష్టించి మలయాళ సామెతల సంకలనాన్ని రచించారు.
- 1851లో "మలయాళం-ఆంగ్ల వ్యాకరణం" వంటి రచనలు, ''రాజ్య సమచారం'',

"పశ్చిమోదయం" వంటి పత్రికలు ప్రచురిత మయ్యాయి.

**3. కల్చరల్ స్టడీస్ అండ్ డాక్యుమెంటేషన్**

- మలబార్‌లోని క్రైస్తవులు మరియు యూదుల జీవితాలు మరియు ఆచారాలను అధ్యయనం చేసి డాక్యుమెంట్ చేశాడు.
- మలబార్ యొక్క మొదటి చరిత్రను రూపొందించి, సామాజిక వాతావరణాన్ని డాక్యుమెంట్ చేశాడు.

**4. ఇవాంజెలికల్ వర్క్**

- క్రైస్తవ బోధనలను బోధించారు మరియు వ్యాప్తి చేశారు, తరచుగా తమిళంలో తరువాత మలయాళంలో ప్రసంగాలు చేశారు.
- తన మిషనరీ పనిని సులభతరం చేయడానికి స్థానిక నాయకులు మరియు సంఘాలతో సంబంధాలను ఏర్పరచుకున్నాడు.

**5. మౌలిక సదుపాయాల అభివృద్ధి**

- మిషన్ స్టేషన్లు మరియు పాఠశాలలను నిర్మించడం
- స్థానిక వాతావరణ పరిస్థితులను తట్టుకోగల నిర్మాణానికి అంటే పైకప్పులకు టైల్స్‌ను అమర్చడం లాంటి నూతన పద్ధతులను ప్రారంభించాడు.

**జ్యోతి:** ఆయన సతీమణి జూలీ డుబోయిస్ గుండర్ట్ ఏవిధంగా పరిచర్యలో సహకరించింది?

**జూలీ డుబోయిస్ గుండర్ట్ యొక్క మిషనరీ పరిచర్య**

**1. బాలికల కోసం విద్యా కార్యక్రమాలు**

- 1839లో తెల్లిచెర్రిలో మొదటి అనాథ బాలికల పాఠశాలను స్థాపించారు.
- పాఠశాల నిర్వహణ, అనాథ బాలికలకు నాణ్యమైన విద్య, సంరక్షణ అందించారు.

**2. మద్దతు మరియు నిర్వహణ**

- తన భర్తతో కలిసి మిషన్ స్టేషన్లు, పాఠశాలల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.
- విద్యా కార్యక్రమాలు మరియు సంఘ కార్య కలాపాలను నిర్వహించడం మరియు అమలు చేయడంలో సహాయపడింది.

**3. కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్**

- స్థానిక మహిళలు మరియు పిల్లలతో కలిసి పనిచేశారు. వారికి మార్గదర్శకత్వం మరియు మద్దతును అందించారు.
- మొత్తం మిషన్ పనిలో సహాయక పాత్ర పోషించారు, సమాజంలో నమ్మకం మరియు సంబంధాలను పెంపొందించడంలో సహాయ పడ్డారు.

**జ్యోతి:** వారిరువురు కలసి చేసిన పరిచర్య ఎంతో ఫలభరితంగా ఉండి ఉంటుంది. మీరేమంటారు?

**మేరి అక్క:** అవును, హెర్మన్ మరియు జూలీ గుండర్ట్ కలసి చేసిన పరిచర్య ఈ ప్రాంతంపై, ముఖ్యంగా విద్య, సాహిత్యం మరియు సాంస్కృతిక అధ్యయనాల రంగాలలో శాశ్వత ప్రభావాన్ని చూపాయి. కేరళ రాష్ట్ర భవిష్యత్తు విద్య మరియు మిషనరీ పనులకు పునాది వేసింది.

**జ్యోతి:** వారి పిల్లలు ఏవిధంగా జీవించారు? వారి పై వారితల్లిదండ్రుల ప్రభావం ఏమిటి?

**మేరి అక్క:** విద్య, మిషనరీ పరిచర్య మరియు సాంస్కృతిక అధ్యయనాల పట్ల వారి తల్లిదండ్రుల అంకితభావంతో ప్రభావితమైన గుండర్ట్ పిల్లలు విద్యా, వైద్య మరియు ఇవాంజెలికల్ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చే వృత్తులను కొనసాగించారు. ఆయన మనుమడు హెర్మన్ హెస్సీ సాహిత్య రంగంలో నోబుల్ బహుమతి పొందారు.

**జ్యోతి:** హెర్మన్ మరియు జూలీ గుండర్ట్ ఎప్పుడు, ఎక్కడ మరణించారు?

**మేరి అక్క:** అనారోగ్య కారణాల వల్ల 1859లో జర్మనీకి తిరిగి వచ్చిన తరువాత, అతను తన సాహిత్య పరిశోధనలను కొనసాగించాడు మరియు అతను మరణించే వరకు విద్యా వర్గాలలో చురుకుగా ఉన్నాడు.

హెర్మన్ గుండర్ట్ ఏప్రిల్ 25, 1893న జర్మనీలోని వుర్టెంబర్గ్‌లోని కాల్వ్ నందు మరణించాడు. తన భర్త మరణించిన తరువాత కూడా జూలీ తన మిషనరీ పరిచర్యను కొనసాగించింది. ఆమె 1885 అక్టోబరు 6న కాల్వ్‌లో మరణించింది.

**జ్యోతి:** కేరళ ప్రభుత్వం గుండర్ట్ జ్ఞాపకార్థం ఏమైనా చేసిందా?

**మేరి అక్క:** తెల్లిచెర్రిలో (ప్రస్తుతం తలస్సేరి అని పిలువ బడుచున్నది) ఉన్న జర్మన్ మిషనరీ హెర్మన్ గుండర్ట్ నివాసం మ్యూజియంగా మారడానికి ముందు దీనిని గుండర్ట్ బంగ్లా అని పిలిచేవారు మలయాళ భాషకు ఆయన చేసిన సేవలకు గుర్తుగా దీనిని కేరళ ప్రభుత్వం మ్యూజియంగా మార్చింది. గుండర్ట్ మలయాళంలో మొదటి భాషా నిఘంటువును మరియు మొదటి మలయాళ

దినపత్రికలైన రాజ్యసమాచారం మరియు పశ్చిమోదయంను ఈ బంగ్లా నుండి ప్రచురించాడు. ఈ మ్యూజియంలో హెర్మన్ హెస్సే లైబ్రరీ, అరుదైన పుస్తకాల సేకరణ, జూలీ గుండర్ట్ హాల్, గుండర్ట్ విగ్రహం మరియు డిజిటల్ బుక్ ఆర్కైవ్స్ ఉన్నాయి.

**జ్యోతి:** ఇంతగా ఒక వ్యక్తి సమాజంపై శాశ్వత ప్రభావాన్ని ఎలా చూపగలడు అనేది వినడానికే ఆశ్చర్యంగా ఉంది. హెర్మన్ గుండర్ట్ జీవితం నుండి మనం నేర్చుకోగల ముఖ్యమైన విషయాలు ఏమిటి?

**మేరి అక్క:** గుండర్ట్ జీవితంలోని ఒక ముఖ్యమైన అంశం అంకితభావం మరియు పట్టుదల యొక్క శక్తి. ఆయన కృషి ఆధునిక మలయాళ సాహిత్యానికి, భాషా అధ్యయనాలకు పునాది వేసింది. జ్ఞానాన్ని నేర్చుకోవడం మరియు పంచుకోవడంలో అతని అభిరుచి సాంస్కృతిక మరియు భౌగోళిక సరిహద్దులను దాటింది. ఒక వారసత్వాన్ని మిగిల్చింది, ఇది ఇప్పటికీ స్ఫూర్తిని ఇస్తూనే ఉంది. అతనిని 'జర్మనీలో పొరపాటున జన్మించిన మలయాళీ' వ్యక్తి అని సాహిత్యవేత్తలు అభివర్ణిస్తారు.

**జ్యోతి:** ధన్యవాదాలు మేరి అక్క. హెర్మన్ గుండర్ట్ మరియు జూలీ దుబోయిస్ జీవిత కథ నిజంగా స్ఫూర్తిదాయకం. ఈ రోజు వారి గురించి తెలుసుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది.

**మేరి అక్క:** నాతో కలసి ప్రార్థనా సమయంలో గడపటానికి వీలుచూసుకొని వచ్చినందుకు కృతజ్ఞతలు. మన దేశంలో మిషనరీ పరిచర్యకు, సాహిత్య ప్రపంచానికి గణనీయంగా దోహదపడిన హెర్మన్ గుండర్ట్ వంటి వ్యక్తులను గుర్తుంచుకోవడం మరియు వారి అడుగుజాడలను అనుసరించడం మన కర్తవ్యం!

**(హెర్మన్ గుండర్ట్ జీవిత చరిత్ర ఇంటర్నెట్ వనరుల ఆధారంగా వ్రాయబడింది)**

**-రూత్ వినయ్, ప్రగతినగర్, హైదరాబాద్**

* * * * * *

# ఈస్ట్ తెలంగాణలో "రండి! ప్రభువు కొరకు పాడుదాం" పాటల పోటీ విజయవంతం

ఈస్ట్ తెలంగాణ రీజియన్‌లో నిర్వహించబడిన "రండి! ప్రభువు కొరకు పాడుదాం" పాటల పోటీ కార్యక్రమం చక్కగా జరిగింది. పాల్గొన్న 25 మంది గాయకుల ప్రతిభకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమం యొక్క విజయానికి ప్రభువును స్తుతిస్తున్నాము.



కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషించిన న్యాయ నిర్ణేతలైన బ్రదర్ ఇమ్మాన్యుయేల్ (ఎల్‌బి నగర్ గ్రాడ్యుయేట్), స్టాఫ్ బ్రదర్ కిరణ్ మరియు సిస్టర్ లీనా (భూపాలపల్లి గ్రాడ్యుయేట్) కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

పోటీ నిర్వహణకు అండగా నిలిచిన వరంగల్ రీజనల్ కోఆర్డినేటర్ బ్రదర్ రాము, ఖమ్మం రీజనల్ కోఆర్డినేటర్ బ్రదర్ రాము మరియు ఇరు జిల్లాల డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్‌కు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ కార్యక్రమమును నిర్వహించుటకు ప్రోత్సహించిన ఎగ్జిక్యూటివ్ కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

ఆడియో విజువల్ డిపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులైన బ్రదర్ గంగారావు (సెక్రటరీ), బ్రదర్ సందీప్ (సెంట్రల్ తెలంగాణ), బ్రదర్ రవి (ఈస్ట్ తెలంగాణ), బ్రదర్ వీరేశం (వెస్ట్ తెలంగాణ) మరియు బ్రదర్ సురేష్ (సెంట్రల్ తెలంగాణ) కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**– జి.గంగారావు**

**సెక్రెటరీ, ఆడియో విజువల్ డిపార్ట్‌మెంట్,**

**యుఇయస్ఐ టిజి**



# STUDENTS UNDER STRESS: IS THERE A WAY OUT?

A teenage girl from Medak district committed suicide as she failed to clear the chemistry paper even for the second time. On similar grounds, a 16-year-old boy from Tandur in Mancherial district died of suicide as he could not clear four subjects in his first-year exams. These are just two examples of the 11 student suicides that occurred when intermediate results were announced in April 2024 in Telangana. Four similar suicides have also been reported in Madhya Pradesh.

A survey conducted in 2022 revealed that young adults aged between 18 and 24 years were disproportionately affected by moderate-to-severe levels of stress, depression, and anxiety. Notably, a recent study conducted by the Indian Council of Medical Research (ICMR) found that 12 to13% of students in India struggle with various psychological, emotional, and behavioural issues. Another study showed that the prevalence of depression, anxiety, and stress among university students had been alarmingly high, with rates of 75%, 88.4%, and 84.4% respectively. These numbers indicate that mental-health challenges are a major issue among young adults.

## Understanding stress

According to the World Health Organization (WHO), stress is defined as a state of worry or mental tension caused by a difficult situation. It is a natural human response that helps us deal with the challenges and threats in our lives. While everyone experiences stress to some degree, how we handle it makes a big difference to our overall well-being. College students, in particular, face high levels of stress one way or the other, and when they fail to manage their stress, it can sometimes lead to

the extreme step of committing suicide. Although arriving at such a drastic step is not justified, it is important to understand the nature and reasons for stress, and more importantly, how to manage stress.

## Why do students feel stressed?

Stress can affect everyone. Therefore, it is important to handle stress effectively. Students often experience stress due to several reasons. Some of them are;

1. **Academic tasks and deadlines**
   Students often feel stressed because of the number of assignments they must complete on time.
2. **Parental anxiety and impractical expectations**
   Parents sometimes put too much pressure on their children to outstandingly excel. That leads the children to stress and anxiety.
3. **Educational system**
   The improper educational systems can also cause stress. Stress is also a repercussion of congested lecture halls, semester grading systems, and long hours of study etc.
4. **Insufficient resources and facilities, huge syllabus**
   Sometimes, students do feel stressed because they do not have sufficient resources or facilities for them to accomplish their academic tasks. The amount of hard work they must put in can also be overwhelming.
5. **Expectations of mindless cramming of concepts**
   Students do feel pressurized to memorize information without truly understanding it. This can lead to stress as they try to remember the ununderstood academic content.
6. **The fear of failure affecting self-worth and self-reliance**
   Students may worry about failing a test or not meeting their expectations, which can impact how they see themselves and their abilities.

## How can stress affect students?

When students are under stress and are not adequately prepared to handle it properly, it can lead to one or more of the following negative effects.

a. **Feeling of loneliness**
   An effect of stress on students is feeling isolated and lonely, as no one understands what they are going through.

b. **Doomed to failure and depression**
   Stress does make a student feel like he or she destined to fail, and such feelings lead him or her to hopelessness and sadness.

c. **Depression, fretfulness, and behavioural problems**
   Stress can also cause depression, anxiety, and behavioural issues such as being easily irritated or upset.

d. **High academic stress**
   Excessive stress can make students feel overwhelming and lead them to poor academic performance.

e. **Altered sleeping pattern**
   Stress can disrupt sleep. Due to stress it is difficult to fall asleep or stay asleep at night.

f. **Increased pressure**
   Feeling stressed can make a student feel like there is a lot of pressure on him or her to perform well in college or in other areas of your life.

**g. Weight gain or weight loss**

Some students may experience changes in weight, due to stress, either gaining or losing weight unexpectedly.

## How can Christian students manage stress?

Christian students are not insulated from stress, but have provisions to manage stress. Let us understand how a Christian student can relieve stress, from a biblical perspective.




**1. Safe to be under God's plan**

As believers in the Lord Jesus Christ, we trust that God has a perfect plan for every one of us. It is important for students to seek out and understand His will for their lives, as that is the safest place to be.

**2. Plan ahead**

Planning for academics and future careers can help students avoid unnecessary stress. It is only planning that helps students meet the academic deadlines and avoid stress.

**3. Be Practical**

Students should be realistic and practical when thinking about their future career. Setting goals that are too high and not achieving them can lead to even more stress.

**4. Choosing courses or groups according to their aptitude and ability**

It is important for students to choose courses or groups based on their own strengths and abilities, and not to impress others or please their parents. For example, a student who was very poor in mathematics took the MPC group on the force of his parents, could not complete his intermediate for four years as he failed in mathematics.

**5. Never compare with others**

Comparing one to others in terms of academics, wealth, talent, or appearance can lead to stress and feelings of inadequacy. Remember that God has created each of us uniquely, and our true worth comes from our identity in Jesus Christ.

**6. Be content**

The Bible records that contentment is what every Christian should practice. (Phil 4:11). Contentment helps us to be happy and reduces stress. We should be content with what we have and who we are.

**7. Communicate with your parents**

It is important for every student to be open to parents and share their strengths, weaknesses, and where they can excel. This will help both students and their parents to have realistic expectations and thus reduce stress.

**8. Power of the word of God**

The word of God has the power to influence even bones and marrows (Heb 4:12). As a student, it is

important to ensure that he or she spends time meditating on God. Why? This can influence one's thinking, perspectives, and decisions.

**9. Practice rejoicing at all times**

Rejoicing at all times is a command. Normally, stress is maintained for a short period of time. It is this time he or she should handle. Rejoicing enables us to focus on God than our inadequacies.

**10.Maintain a godly fellowship**

Always have a few believing friends with whom you can share and pray. The burden can be unloaded while sharing with friends. While in a stressful situation, Daniel shared it with his three friends, prayed together, and was released from stress.

**11.Be attached to a mentor**

Every student should have a mentor. Students should approach their mentors unashamedly when under stress. In the mentee-mentor fellowship, the students understand the objective view and are released from stress with the prayers, love, and counselling of their mentors.

**12.Trust in the Lord always**

No situation is above God or His power. Hence, trust in the Lord. If it is a red sea, He can divide it (Ex. 14:13). It is a war; He can fight for us (1 Sam 17:37). If it is an enemy, He can defend us (2 Chron 20:15).

**13.Prioritize the work**

Sometimes stress causes as there are many things to be done at a time. It is always good to prioritize work in order of importance and urgency. This will release students from stress.

**14.Learn to say NO**

Everyone should learn to say 'No' when he or she is overwhelmed with many works. It is better to perform the work with precision and agreed-upon responsibilities than to accept every responsibility and not complete anything.

**15.Failure is not final**

Every human is bound to fail in an aspect or the other. For example, when students fail in examinations, they should understand that exams are an area of their whole life. They cannot apply failures in one area to their entire lives. With God, failure is not final. The Bible is full of examples of how God is in the business of calling people from failure to return to him for restoration. God is a God of second chance too. We cannot write ourselves off, because of a single failure in life. Instead, we can learn lessons from every failure and turn them into great opportunities.

## Conclusion

Stress management is a crucial skill for students. By recognizing the causes of stress and implementing helpful tips, students can effectively manage their stress levels and maintain their mental wellbeing. Recall that taking care of your mind is just as important as taking care of your academics. Therefore, let us prioritize mental health and manage stress in our lives. May God help our students to get relief from stress and progress in their spiritual, mental, academic, social, and personal lives!

**- P. Stanley Jones,**
**Mancherial**



# సంబంధాలు

"మీ విరోధియైన అపవాది గర్జించు సింహము వలె ఎవరిని మింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు" (1 పేతురు 5:8) అని బైబిల్ చెబుతుంది. సింహం, వేటాడాలనుకునే జంతువును ఒంటరి చేసి దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లే, ఈ అపవాది ఎన్నో విధాలుగా విశ్వాస విద్యార్థుల ను మ్రింగడానికి ప్రయత్నిస్తుంటాడు. వారి మధ్య ఆరోగ్యకరమైన సంబంధాలు లేకుండా చేయడం కూడా అతని ప్రధాన ఉద్దేశ్యాలలో ఒకటి.

## అపవాది ఉచ్చులు

విశ్వాస విద్యార్థులు, ముఖ్యంగా ఇయు విద్యార్థులు ఈ అపవాది ఉచ్చులో చిక్కుకునే అవకాశం ఎక్కువ. ఒకరిపట్ల ఒకరు అసూయలు, సీనియర్ విద్యార్థిని అనే గర్వం, గ్రాడ్యుయేట్ అన్నలకు, అక్కలకు తమను తాము కనపరచుకోవాలని, విశ్వాస విద్యార్థులంటే తామే అనట్లుగా ప్రవర్తించడం వంటివి ఇటువంటి ఉచ్చులే.

ఇంకొంత మంది "ఇయు" కమిటీ సభ్యుల మంటూ తోటి ఇయు విద్యార్థులతో డంబం ప్రదర్శిస్తుంటారు. మరి కొంతమంది తోటి విశ్వాస విద్యార్థులను గౌరవించరు. వారి కంటే వయసులో మరియు విశ్వాస జీవితంలో పెద్దవారి మాటలు వినకుండా, వాటిని పట్టించుకోకుండా ఆరోగ్యకరమైన సంబంధాలను చెరుపుకుంటారు.

మరి కొంతమంది విద్యార్థులు వేరే విశ్వాస విద్యార్థుల చిన్న తప్పులను కూడ క్షమించలేరు. ప్రతి చిన్న విషయం గ్రాడ్యుయేట్స్‌తో, స్టూడెంట్స్‌తో షేర్ చేసి ఆ విశ్వాస విద్యార్థులను అందరి దృష్టిలో చెడ్డవారిగా చూపడానికి ప్రయాసపడుతుంటారు.

విశ్వాస విద్యార్థులు కొంతమంది ఆపోజిట్ జెండర్‌తో ఎక్కువగా మాట్లాడడం, ఫోనులో మాట్లాడుతూ వారి మధ్య ఉన్న స్నేహ భావాలను కోల్పోతుంటారు. కొన్ని సందర్భాలలో విద్యార్థినీల ను చులకనగా మాట్లాడడం, వారిని వ్యంగంగా మాట్లాడుతూ కించపరస్తూ ఉంటారు.

కొంతమంది రూమ్స్‌లో, హాస్టల్స్‌లో సాక్ష్యం కోల్పోతూ ఒకరంటే ఒకరు గిట్టనివారుగా ఉంటారు.

ఈ విధంగా ఆపవాది విశ్వాస విద్యార్థుల మధ్యలో సంబంధం చెరపడానికి ప్రయత్నిస్తుంటాడు. కాబట్టి ప్రభువు చెంత వాటిని ఒప్పుకుంటూ ఆరోగ్యకరమైన సంబంధాలను పెంచుకోవాలి.

## అపవాది ఉచ్చు నుండి తప్పించుకోవడానికి ఏం చేయాలి?

★ ప్రార్థన, వాక్యం ద్వారా అపవాది ఉచ్చులను ఎదిరించాలి.

★ ఒకరినొకరు ప్రేమించి క్షమించుకోవాలి.

★ తోటి విద్యార్థులను గౌరవించాలి మరియు వారి అభిప్రాయాలను వినాలి.

★ ఒకరికొకరు సహాయం చేసుకోవడం, సమస్యలను పరిష్కరించడానికి కలిసి పనిచేయాలి.

**మంచి సంబంధాలు - ఒక అమూల్యమైన నిధి**

మనం మన జీవితంలో ఎదుర్కొనే అనేక పరీక్షలలో ఒకటి, మనతో, మన తోటి విద్యార్థులతో మరియు ప్రభువుతో మంచి సంబంధాలను ఏర్పరచుకోవడం. మంచి సంబంధాలు లేనప్పుడు మన జీవితం కేవలం చీకటిలో జీవించడం లాంటిది.

**మంచి సంబంధాలు లేనప్పుడు కలిగే నష్టాలు**

**★ ప్రేమను చూపించలేకపోవడం**

మనమందరం ప్రేమను అనుభవించాలని కోరుకుంటాం. మంచి సంబంధాలు లేనప్పుడు, మనం తోటి విద్యార్థులకు ప్రేమను చూపించటం కష్టం. మన హాస్టల్‌లో, కాలేజీలో, రూములో వారిని ఆదుకోవడానికి, వారి కోసం ప్రార్థించ డానికి మనం ఇష్టపడకపోవచ్చు.

**★ దేవుడు మెచ్చిన పరిచర్యను చేయలేకపోవడం**

దేవుడు మనలను ఆయనను ఆరాధించేందుకు, మరియు సువార్తను ప్రచారం చేయడానికి పిలిచాడు. మంచి సంబంధాలు లేనప్పుడు, దేవుడు మనకు అప్పగించిన పనిని నిర్వహించడం మనకు కష్టం అవుతుంది.

**★ మంచి సాక్ష్యాన్ని చూపలేకపోవడం**

మనం క్రైస్తవులమని చెప్పి, ఇతరులకు మంచి సాక్ష్యాన్ని చూపలేకపోతే, వారిలో అనుమానం మరియు గందరగోళాన్ని కలిగించవచ్చు.

**★ తప్పుడు అభిప్రాయాన్ని కల్పించడం**

మన ప్రవర్తన ద్వారా మనం ఇతర మతాల విద్యార్థులలో క్రైస్తవుల గురించి తప్పుడు అభిప్రాయాన్ని కల్పిస్తాం.

**మంచి సంబంధాల వల్ల లభించే ఉపయోగాలు**

**★ ప్రేమను అనుభవించగలం**

మంచి సంబంధం కలిగి ఉండడం ద్వారా మనం ఇతరులకు ప్రేమను చూపించగలుగుతాం, వారితో కలిసి సమయాన్ని గడపడం, వారికి సహాయం చేయడం మరియు వారిని ఆదుకోవడం చేయగలం.

**★ ఫలభరితమైన పరిచర్య**

మన హాస్టల్‌లో, కాలేజీలో, రూములో మరియు తోటి విద్యార్థుల మధ్య ఫలభరితమైన పరిచర్యను చూడగలం.

**★ క్రైస్తవ విశ్వాసాన్ని ప్రచారం చేయడం**

మన ప్రవర్తన ద్వారా మనం ఇతరులకు క్రైస్తవ విశ్వాసాన్ని ప్రచారం చేయగలుగుతాం. ఫలితంగా, విద్యార్థులు ప్రభువులోకి వచ్చే అవకాశముంటుంది.

**★ ఆత్మఫలం వృద్ధిచెందుతుంది**

మంచి సంబంధాలు ఆత్మఫలం లక్షణాలు పెరగడానికి కూడా దోహదపడతాయి.

**★ బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగుతాయి**

ఈ సానుకూల వాతావరణం బైబిల్ స్టడీస్ పట్ల విద్యార్థులకు ఆసక్తిని కలిగించడమే కాకుండా సమకాలీన అంశాలలో బైబిల్ యొక్క ప్రాముఖ్యతను గ్రహించి, దాని ఉపదేశాల ప్రకారం జీవించడానికి ప్రేరణ కలిగిస్తాయి.

**ముగింపు**

అపొస్తలుడైన పౌలు "ప్రభువునందు ఏకమనస్సు గలవారై యుండుడని యువొదియను, సుంటుకేను బతిమాలుకొనుచున్నాను" (ఫిలిప్పీ 4:2) అని రాశాడు. పౌలు వీరి గురించి సాక్ష్యమిస్తూ, వీరు సువార్త పనిలో ప్రయాసపడినవారని, వీరి పేర్లు జీవగ్రంథ మందు వ్రాయబడినవనియు చెబుతూనే వీరిని ఏకమనసు గలవారై ఉండాలని కోరుకుంటున్నాడు.

మంచి సంబంధాలు సువార్తకు శక్తినిస్తాయి. విభేదాలు, గొడవలు, పోటీలు సువార్త ప్రచారాన్ని బలహీనపరచగలవు. పౌలు వ్రాసినట్లు, సంబంధాలు చక్కగా ఉన్నప్పుడు మాత్రమే మనం దేవుని కృపను పూర్తిగా అనుభవించగలము మరియు మనం ప్రపంచానికి దేవుని ప్రేమను సమర్థవంతంగా ప్రకటించగలము.

**- సి. రఘుపతి,**
**స్టాఫ్, నిర్మల్**

# దేవుడు ఇయు పరిచర్యను నాకు అనుగ్రహించాడు



**వివి: హాయ్ బ్రదర్, మీ కుటుంబం గురించి కొంచెం చెప్పగలరా?**

**డా॥సుబ్బారావు:** నేను ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలోని సంతరావూరు అనే మారుమూల గ్రామంలో ఒక పేద కుటుంబంలో జన్మించాను. నా తల్లిదండ్రులు బడుగు పేతురు మరియు సుజ్ఞానమ్మ, నాకు ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు.

**వివి: అంత పేదరికంలో మీరు ఎలా చదువుకున్నారు?**

**డా॥సుబ్బారావు:** మా గ్రామంలోనే నేను ప్రాథమిక విద్యను పూర్తి చేశాను. ఆ తర్వాత పక్క గ్రామానికి వెళ్లి ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్నాను. మా కుటుంబం చాలా పేదరికంలో ఉండటం వల్ల చదువుకునేందుకు చాలా కష్టం పడ్డాను.

**వివి: మీరు ఎలా ఇంజనీరింగ్‌లో చేరారు?**

**డా॥సుబ్బారావు:** పదవ తరగతి పూర్తి చేసిన తర్వాత నా పెద్దన్నయకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. దానితో నన్ను రెసిడెన్షియల్ కాలేజీలో చేర్పించారు. అక్కడ నేను ఇంటర్ పూర్తి చేశాను. ఆ తర్వాత ఎంసెట్‌లో మంచి ర్యాంక్ వచ్చింది. దానితో నేను ఇంజనీరింగ్‌లో చేరగలిగాను. అయితే, నేను తెలుగు మీడియం నుండి రావడం వల్ల, ఇంజనీరింగ్‌లో చాలా కష్టపడాల్సి వచ్చింది.

**వివి: మీరు యేసుక్రీస్తును ఎప్పుడు తెలుసుకున్నారు?**

**డా॥సుబ్బారావు:** 1998లో, నేను ఇంజనీరింగ్ రెండవ సంవత్సరంలో చదువుతున్న సమయంలో ఒక ఇబియస్‌కు ఆహ్వానించబడ్డాను. అక్కడ బ్రదర్ జోసఫ్ శ్రీనివాస్ రెడ్డి గారు అపొ.కార్య 16:31 గురించి బోధించారు. అందులో "యేసునందు విశ్వాసముంచడం ద్వారా నీవు మరియు నీ యింటివారు రక్షణ పొందుతారు" అని రాసి వుంది. నా కుటుంబం పై నాకు చాలా ప్రేమ ఉండడంతో నేను యేసుక్రీస్తును సంపూర్ణంగా అంగీకరించాను.

**వివి: మీరు దేవుని కృపాకటాక్షం మీ జీవితంలో ఎలా చూశారు?**

**డా॥సుబ్బారావు:** దేవునిని నమ్మిన తర్వాత నా హృదయం సంతోషంతో నిండింది. సబ్జెక్ట్స్ బాగా అర్థమయ్యాయి మరియు నేను మంచి మార్కులు సాధించాను. నేను తెలుగు మీడియం నుండి రావడం వల్ల మరియు ఇంజనీరింగ్ చేయడం నావల్ల కాదు అనుకున్నప్పటికీ, దేవుడు నన్ను బి.టెక్‌లో 67.63% మార్కులతో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యేలా చేసాడు. దేవుడు నాకు సహాయం చేసి, నా జీవితాన్ని మార్చాడు.

**వివి: విద్యార్థిగా ఏలా సేవ చేశారు?**

**డా॥సుబ్బారావు:** మూడవ సం॥ నుండి సమమం ఉన్నప్పుడెల్ల దేవుని పనిలో వాడబడుతూ వచ్చాను. నాల్గవ సం॥ నుండి ఉదయకాల ప్రార్థనలు ప్రారంభించాను. దేవుడు ఎంతో చక్కగా నడిపించాడు. మా కాలేజీ కెయల్‌సిఇ గ్రీన్‌ఫీల్డ్స్ క్యాంపస్ సమీపంలోని వడ్డేశ్వర గ్రామంలో అనేక మంది విద్యార్థులు రూమ్స్‌లో ఉండేవారు. ఉదయం ఐదు గంటలకు నేను హాస్టల్ నుండి విద్యార్థుల రూమ్స్‌కు వెళ్ళి ఉదయకాల ప్రార్థనలు చేసి మరలా హాస్టల్‌కు వచ్చేవాడిని. దేవుడు నన్ను ఎంతోమంది విద్యార్థులకు ఒక మంచి స్నేహితుడిగా ఉంచాడు. నేను ఉండే హాస్టల్‌లో ర్యాగాంగ్ ఉండేది కాదు. ఆవిధంగా దేవుడు నన్ను వాడుకున్నాడు.

**వివి: చీరాల ఇయులో మీకు ఎలాంటి అనుభవం ఉంది?**

**డా॥సుబ్బారావు:** నేను చీరాల ఇయులో కొంతకాలం ఉన్నాను. అక్కడ డా. సుధాకర్ మరియు సునీత అక్క వాళ్ల కుటుంబం నన్నెంతగానో ప్రోత్సాహించింది. వారి కుటుంబం నా జీవితంలో నేను మరిచిపోలేని ఒక ఓపెన్ హోం.

**వివి: మీ వివాహం గురించి తెలియజేస్తారా?**

**డా॥సుబ్బారావు:** ఇయు పరిచర్యలో పాల్గొంటున్న వ్యక్తినే దేవుడు నాకు భార్యగా ఇచ్చాడు. మా

వివాహం 2007లో జరిగింది. నా భార్య రాగమ్మకు కూడ ఇయులో పని చేయాలని ఉండేది. మాకు ఇద్దరు పిల్లలు, అనాని రేచల్, సోఫియా రేచల్. వివాహం తర్వాత, మేము రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లికి మారాము. నా భార్య నాకు మంచి సహాయంగా ఉంది, మరియు మేము కలిసి ఇయు పరిచర్యను కొనసాగించాము.

**వివి: శంకర్‌పల్లిలో మీరు ఎలాంటి పరిచర్య చేశారు?**

**డా॥సుబ్బారావు:** శంకర్‌పల్లిలో స్థానిక సహోదరుల తో కలిసి, మేము ఇయు పరిచర్య ప్రారంభించాము. విద్యార్థులకు దేవుడు చక్కగా అర్థమయ్యే విధంగా బోధించాము.

**వివి: మీరు ప్రత్యేకంగా ఎందుకు టీచింగ్ ఫీల్డ్ ఎంచుకున్నారు?**

**డా॥సుబ్బారావు:** నేను నశించిపోతున్న విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా టీచింగ్ ఫీల్డ్ ఎంచుకున్నాను. దేవుడు నన్ను అందులోనే కొనసాగిస్తున్నాడు.

**వివి: గ్రాడ్యుయేట్‌గా మీరు ఎదుర్కొన్న ఛాలెంజస్ ఏమిటి? హత్య ప్రయత్నం మీ జీవితంపై ఎలాంటి ప్రభావం చూపింది?**

**డా॥సుబ్బారావు:** నేను గ్రాడ్యుయేట్‌గా చాలా ఛాలెంజస్‌ను ఫేస్ చేశాను. దేవుని కొరకు స్టాండ్ తీసుకున్నప్పుడు 2008లో నా మీద హత్య ప్రయత్నం కూడా జరిగింది. పరీక్షల్లో కాపీయింగ్‌కు అనుమతించనందుకు విద్యార్థులు నాపై దాడి చేసి నన్ను చంపాలని చూశారు. అయితే, దేవుడు నన్ను కాపాడాడు. ఇది దేవుని కృపపై నా విశ్వాసాన్ని మరింత పెంచింది. ఆ సంఘటన తర్వాత మరొక కాలేజిలో నాకు ఏగ్జామ్ డ్యూటినే కాన్సిల్ చేశారు.

**వివి: మీ రీసర్చ్ ఎలా సాగింది?**

**డా॥సుబ్బారావు:** నా రీసర్చ్ చాలా ఛాలెంజ్‌గా సాగింది. దాదాపు 10 సం॥లు చాలా కష్టాలు అనుభవించాను. నేను యేసుక్రీస్తును సేవించడం వలన ఒక పెద్ద ప్రొఫెసర్ చాలా ఇబ్బంది పెట్టాడు. అయితే, దేవుడు అతని చేతులమీదగానే నేను పిహెచ్‌డీ అవార్డ్ తీసుకోవడానికి సహాయం చేశాడు.

**వివి: మీరు మీ రీసర్చ్ సమయంలో ఇయు పరిచర్యను ఎలా కొనసాగించారు?**

**డా॥సుబ్బారావు:** ఈ 10 సం॥లలో నేను ఇయు పరిచర్యను ఎక్కడ వదలలేదు. దాని ప్రభావం ఇయు మీద పడకుండ దేవుడు కాపాడాడు. నేను ఎక్కడ వున్న అక్కడ ఇయు పరిచర్యలో పాల్గొనేవాడిని.

**వివి: సన్‌సిటీ ఇయు, ఇజియఫ్‌తో మీకు ఎలాంటి అనుభవం ఉంది?**

**డా॥సుబ్బారావు:** 2011లో శంకర్‌పల్లి నుండి సన్‌సిటీకి మారి ఏయూ జోన్‌లో భాగస్వామి అయ్యాము. 2013లో మహేశ్వరంలో జాబ్ చేయడానికి వెళ్ళాను. అక్కడ కూడా ఇయుని బలపరచడానికి దేవుడు సహాయం చేశాడు.

ఏయూ నుంచి సన్‌సిటీ వేరైన తరువాత సన్‌సిటీ ఇయు, ఇజియఫ్‌ని ముందుకు తీసుకు వెళ్ళడానికి దేవుడు సహాయం చేశాడు. సన్‌సిటీ ఇయు, ఇజియఫ్‌లో మా కుటుంబం ఓపెన్ హోమ్‌గా ఉండడానికి, మార్నింగ్ ప్రేయర్స్, ప్రేయర్ వాక్స్, ఇబియస్, బిబియస్, ఇజియఫ్ కలిగి ఉండడానికి దేవుడు సహాయం చేస్తున్నాడు.

**వివి: దేవునితో మీకున్న అనుభవం ద్వారా విద్యార్థులకు ఏమి తెలియజేస్తారు?**

**డా॥సుబ్బారావు:** దేవుని కృపాకటాక్షం మాత్రమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చిందని నమ్ముతాను. నా జీవితంలో అనేక కష్టాలు ఉన్నప్పటికీ, దేవుడు నన్ను ఎల్లప్పుడూ నడిపించాడు.

దేవుడు అందరినీ ప్రేమిస్తాడు మరియు మన జీవితాలలో మనల్ని నడిపించడానికి సిద్ధంగా ఉన్నాడు. దేవుని పై విశ్వాసం ఉంచితే మనం ఏమైనా సాధించవచ్చు.

**వివి: మీరు ఇయు పరిచర్యను ఎలా చూస్తారు?**

**డా॥సుబ్బారావు:** నాకు ఇయు పరిచర్య అంటే చాలా ప్రేమ. ఇది నా జీవితంలో ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉంది. నేను ఇయు పరిచర్యలో ఎప్పుడూ పాల్గొనడానికి సంతోషిస్తాను. విద్యార్థుల జీవితాల్లో దేవుని సత్యాన్ని తెలియజేసి వారిని ఆయన దగ్గరకి నడిపించడం నా ధ్యేయం. దేవుడు ఇయు పరిచర్యను నాకు అనుగ్రహించాడు.

**వివి: మీ గురించి వివితో చాలా విషయాలు పంచుకున్నందుకు ధన్యవాదాలు! మీ కుటుంబం మరింతగా దేవుని చేత వాడబడాలని కోరుకుంటున్నాం.**

**డా॥సుబ్బారావు:** థాంక్యూ! పరిచర్యలో పౌలు లాగా పనిచేస్తూ ప్రభువును సేవించాలనేది మా ఆశ. మా కొరకు ప్రార్థించండి.



కథానిక

# చేయి చేయి కలిపి యేసు మనసును కలిగి

రోజులాగే గబగబా వంట చేయడానికి ఉపక్రమించి, ఫ్రిజ్‌లో కూరగాయలు తీస్తుండగా సెల్ మోగింది. ఎవరై ఉంటారబ్బా అని అనుకుంటూ ఫోను తీసింది. బీనా నుండి కాల్ వచ్చింది. హల్లో మా బాగున్నావా? అంది అమల. బాగున్నాం మీరు ఎలా ఉన్నారు? అన్నా, పిల్లలు ఎలా ఉన్నారు? పిల్లలు ఎలా చదువుతున్నారక్కా? మీ ఆరోగ్యం బావుందా? అని ఒక దాని వెనుక ఒకటి అడిగి అన్నీ తెలుసుకుంది బీనా. అక్కా! రోజూ కాల్ చేసి మాట్లాడదాం అనుకుంటున్నా గానీ, కుదరడం లేదక్కా. సారీ చేయ లేకపోయినందుకు. మీరు కాల్ చేసినపుడు కూడా తీయలేదు తర్వాత కూడా చేయలేదు ఐయాం రియల్లీ సారీ అక్కా అంది. ఫర్లేదు బీనా! నీకు కుదిరినపుడు చేస్తూవుంటావు కదా! మొన్న నీకు బాగలేదని విన్నాను అందుకే చేశాను. ఇపుడెలా వుందమ్మా అంది ఎంతో ప్రేమగా. బాగుందక్కా ఫర్లేదు. థ్యాంక్స్ నేను చెప్పక పోయినా మీరు ప్రార్థన చేస్తుంటారని నాకు తెలుసు. థ్యాంక్సు అక్కా అంది బీనా.

బీనా! మీ అందరి కోసము ప్రార్థన చేసినప్పుడే నేనూ సుఖంగా ఆనందంగా ఉంటాను. మీరు కూడా మా కోసం ప్రార్థన చేస్తున్నందుకు థ్యాంక్స్ అమ్మా! అంది. మనము ఒకరి కోసం ఒకరు ప్రార్థన చేసుకోవడం మన ప్రభువు మనకిచ్చిన భారం బాధ్యత. అన్నట్లు నువ్వెందుకు కాల్ చేశావో చెప్పనే లేదు అంది నవ్వుతూ అమల.


అవునక్కా అసలు సంగతి మర్చిపోయాను. మన పిల్లలు అంటే డిగ్రీ కాలేజ్ గార్ల్స్‌కు నెక్స్ట్ సాటర్ డే, సండే రెండు రోజులు సెలవులు ఉన్నాయట. వాళ్ళు, ఊర్లకు కూడా వెళ్ళడం లేదట. సీనియర్ స్టూడెంట్స్ అమూల్య, అరుణ, స్వప్న, దివ్య చెప్పారు. ప్రతిరోజు బైబిలు స్టడీకీ కొంతమంది జూనియర్స్ వస్తున్నారట. వాళ్ళకోసం ఈ రెండు రోజుల్లో ఇసి పెడితే బాగుంటుందని వాళ్ళ ఆలోచన. ఓ ఎనిమిది మంది ఉన్నారట. వాళ్ళతో పాటు ఈ నలుగురు. ఇంకా సబ్ జూనియర్స్ మరో ఇద్దరూ రెడీగా ఉన్నారట. కమింగ్ సాటర్ డే, సండే ఇసి పెట్టుకుందాం అక్కా. కమిటీ వాళ్ళకు కూడా మెసేజ్ చేశాను అంది. బీనా! ఎంత మంచి మాట చెప్పావమ్మా వీళ్ళందరి కోసం మనం ప్రార్థన చేస్తున్నాం కదా. దేవుడు ద్వారాలు తెరిచాడు. ఎప్పటిలాగే రాత్రి పది గంటలకు మన జోన్ లేడీ గ్రాడ్యుయేట్స్‌నందరినీ కలుపు. గూగుల్ మీట్‌లో మీటవుదాం.

********

గూగుల్ మీట్‌లో అందరూ జాయినయ్యాక గుడ్ ఈవెనింగ్ టు ఆల్. ప్రెయిజ్ ద లార్డ్. ఈ మీట్ ఎందుకంటే... అని జరిగిన విషయాలన్నీ మళ్ళీ పూస గుచ్చినట్లు చెప్పుకొచ్చింది బీనా, అందరు సంతోషపడ్డారు. ప్రార్థన చేశారు. డివోషన్స్ ఒకరు, డాక్ట్రిన్స్ ఒకరు, జిబియస్, ప్రాక్టికల్ టాకులు, ఏ పూట ఏమి వండాలి, ఏ స్నాక్స్ చేయాలి అనే విషయాలు డిస్ కస్ చేసుకోవడమే గాక ఆ పనులు అన్నీ హాట్ కేకుల్లా ఒకొక్కరు పంచుకున్నారు. టూబైటూ మీద ఎక్కువ ఫోకస్ చేయాలని తీర్మానించుకున్నారు. వెన్యూ కోసం ఎక్కడికో ఎందుకూ మా ఇల్లు వాడుకోండి అన్నది అమల. ఎప్పుడూ మీరు చెప్పే మాటేగా ఇది అని నవ్వుకున్నారు అందరూ. ప్లానింగ్ అయ్యాక ఒకొక్కరు దేవునికి స్తుతులు చెల్లించారు. ఫ్రైడే ఈవెనింగ్ కలుద్దాం బై... బై అనుకుంటుంటే, గూగుల్ మీట్‌లో కాదమ్మ... ఇసిలో మీటవుదాం అంది అమల నవ్వుతూ. ఆ మాటకు అందరూ నవ్వుకున్నారు.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్

# NAGARKURNOOL




## General Information

**Student population:** 25000 (Approx.)

**No. of Colleges: 50**

Junior Colleges: 30, Degree Colleges: 10, P.G Center: 1, Medical College: 1, Agricultural College: 1, Vocational Colleges: 4 , I.T.I: 3

**EU Students:** Boys: 6, Girls: 7

**EGF Families:** 2 **Single Men:** 2,

**Single Women:** 5

## A brief introduction to Nagarkurnool

Nagarkurnool district is a very backward and dry area in the old Mahabnagar region. It is located in the southern region of the Telangana state. The town of Nagarkurnool is the district headquarters. The district is spread over an area of 6,545.00 square kilometers (2,527.04 sq mi). It is the third-largest district by area. This district has a population of 861,766. Nagarkurnool has a sex ratio of 968 females per 1000 males and a literacy rate of 54.38%. 107,459 (12.47%) were under 6 years of age. 87,830 (10.19%) lived in urban areas. Scheduled castes and scheduled tribes made up 183,769 (21.32%) and 106,880 (12.40%) of the population, respectively. The district has four revenue divisions of Achampet, Nagarkurnool, Kalwakurthy, and Kollapur and is subdivided into 20 mandals.

## Religion in Nagarkurnool (2011)

Hinduism - 93.16%
Islam - 5.70%
Christianity - 0.44%
Other or not stated - 0.70%

## Challenges

1. Strong belief system and idolatry among the students.
2. Students are of village background. They come to study in headquarters, and in the evening they go back to their villages.
3. Less number of graduates and local graduates families.

## Praising Points


1. His grace and guidance to establish ministry in Nagarkurnool district and for last academic year's ministry.
2. Over the period, many prayer walks were done, with many graduates joining us in praying for Nagarkurnool.
3. New EGF and district committees were formed.
4. Conducted E-camps, DTCs, and LT camps, and so many Christmas programs were conducted. And also, EGFs and Bible studies are going on regularly.

## Prayer Points

1. Visionary students, graduates, and some families may come in revenue divisions.
2. New EU committee and EGFs and EU bible studies to be regular.
3. This academic year's ministry may be fruitful.
4. Graduates may involve passionately and effective work to be done in continuing the ministry in Nagarkurnool.
5. In this academic year, Kalvakurthy and Achampet mandals may be reached.

**- P. Ravi Varma, DIstrict Incharge**

# ఆగష్టు '24 పజిల్ - దానియేలు గ్రంథము (5-6 అధ్యాయాలు)




**అడ్డం**

1. దానియేలును సింహపుబోనులో వేసిన తరువాత రాజు తన నగరునకు వెళ్లి ఆ రాత్రి అంతయు ఏమి చేశాడు?
4. మాదీయుడగు దర్యావేషు ఎన్ని సంవత్సరముల వాడై సింహాసనము నెక్కెను?
6. రాజు గుహదగ్గరకు రాగానే, దుఃఖ స్వరముతో దానియేలును ఏటువంటి సేవకుడు అని అన్నాడు?
7. దానియేలు రాజుతో నీ ప్రాణమును నీ సకల మార్గములును ఏ దేవుని వశమున ఉన్నవో ఆయనను నీవు ఏమి చేయలేదు అని చెప్పాడు?
11. రాజు యొక్క నగరు గోడ పూత మీద ఏదో యొక వ్రాత వ్రాయుచున్నట్లు రాజు చూడగా రాజు ముఖము వికారమయ్యి మనస్సులో ఏమి జరిగినది?
12. ఆ గడియలో ఎవరి హస్తపు వ్రేళ్లు కనబడి రాజు యొక్క నగరు గోడ పూత మీద ఏదో యొక వ్రాత వ్రాయుచున్నట్లు రాజు చూశాడు?
13. ఏ సమయమున రాజు వేగిరమే లేచి సింహముల గుహ దగ్గరకు త్వరపడిపోయాడు?
14. దానియేలు అనుదినము ఎన్ని మార్లు మోకాళ్లూని ప్రార్థన చేయుచు వచ్చువాడు?
15. రాజునకును అతని యధిపతులకును జరిగిన సంగతి రాణి తెలిసికొని విందు గృహమునకు వచ్చి రాజు యొక్క మనస్సు ఎలాగు ఉంటే మంచిదని చెప్పింది?

**నిలువు**

2. రాజ్యములో వున్న ముఖ్యులు అందరు యోచనచేసి ఎన్ని దినముల వరకు రాజు యొద్ద తప్ప మరి ఏ దేవుని యొద్దనైనను మానవుని యొద్దనైనను ఎవడును ఏ మనవియు చేయకూడదు అని శాసనముగా చాటింపజేశారు?
3. చేతి వ్రాతను చదివి దాని భావమును రాజునకు తెలియజెప్పువానికి రాజ్యములో ఎలాగు ఏలుదురు అని రాజు తెలియజేశాడు?
4. దానియేలు యిటువంటి బుద్ధిగలవాడై ప్రధానులలోను అధిపతులలోను ప్రఖ్యాతి నొందియుండెను.
5. రాజ్యములోని సకల ప్రభుత్వముల యందుండు నివాసులు ఎవరి దేవునికి భయపడుచు ఆయన సముఖమున వణకుచుండవలెనని రాజు ఆజ్ఞ ఇచ్చాడు?
8. దానియేలు తన దేవునికి ప్రార్థన చేయుచున్నాడు అను మాట రాజు విని బహుగా వ్యాకులపడి, దానియేలును ఏమి చేయవలెనని తన మనస్సు దృఢము చేసికొన్నాడు?
9. బెల్షస్సరు రాజు యొక్క తండ్రి ఎవరు?
10. ఆ చేతి వ్రాత చదువుటయైనను దాని భావము తెలియజెప్పుటయైనను వారివల్ల కాకపోయినందున రాజగు బెల్షస్సరు యొక్క ముఖము ఎలాగు అయినది?

**- కె.కిరణ్ కుమార్,**
**స్టాఫ్, మహబూబ్‌నగర్**

* * * * * * * * *

### జూలై '24 పజిల్ - దానియేలు గ్రంథము (3-4 అధ్యాయాలు)

**అడ్డం**

1. కలతపెట్టెను
6. పరిశుద్ధ దేవతల
9. దర్శనములు
10. తరతరములు
13. పెంటకుప్పగా
14. వికారమాయెను
15. జ్ఞానులనందరిని
16. అరువదిమూరలు
17. బలిష్ఠులలో కొందరిని
18. స్తోత్రముచేసి

**నిలువు**

1. కల్దీయులలో కొందరు ముఖ్యులు
2. బ్రహ్మాండమైనవి
3. పాపములు
4. పశువులవలె
5. ఏడంతలు
7. దేవతల
8. ఎన్నికకు రానివారు
11. రక్షించెను
12. రాచకార్యములు
16. అగ్నిజ్వాలలచేత

**విజేతలు:**
1. మహేశ్వరి, స్టడీ సెంటర్, 2. జ్యోతి గంగారాం, కొంపల్లి



# I have a dream...

I dream of a world, where love shines bright
Where equality and justice, ignite
A world where skin color, no longer divides
Where humanity unites, with open hearts and minds

I dream of a day, when freedom rings
When every voice is heard, and every soul sings
A day when mountains of prejudice, are laid low
And valleys of oppression, are lifted high and slow

I dream of a land, where children play
Together, hand in hand, in a brighter day
Where diversity is celebrated, and love is the way
And everyone can live, without fear, every single day

May this dream become, a reality we see
Where love and kindness, set humanity free.

An original poem inspired by the themes of
**Martin Luther King Jr.**

UESI PUBLICATIONS Since 1988

**UESI PUBLICATION TRUST - TELANGANA BRANCH**

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI Publication Trust, Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.
(For Private Circulation Only)